50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No. H. NL. 18. విడిప్రతి 50 పైసలు శుక్రవారం 9-5-1980

రామా స్టీల్స్
(హోల్ సేల్ ఇనుప వ్యాపారులు)
ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్ వద్ద)
నెల్లూరు-3 ఫోన్ : 2017

అన్నిరకముల ఇనుపసామానులు, కమ్మీలు, బండిపట్టాలు, ఆంగ్లేర్లు మరియు చీలలు, పైపులు, హాండ్ పంపులు, పారలు, పలుగులు వగైరా లభువిచ్చేయండి.

సమాజసేవ

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 19

శ్రీ వెంకటేశ్వర
ఫోటోస్టాట్
కాపీయింగ్ సెంటర్
స్టోనహౌస్‌పేట - నెల్లూరు-2
జెరాక్స్ ఫోటో స్టాట్
డూప్లికేటింగ్
టైప్ : తెలుగు, ఇంగ్లీసు
ఫోన్ నెం : 2139
అన్నిరకములైన డాక్యుమెంట్లు, మార్కులు కొలతలు, సైసెన్సులు మొదలగునవి కాపీదాతిని ఇవ్వబడును.

శాసనసభ్యుల నివేదనపై ముఖ్యమంత్రి ఉత్తరువు

జూన్ ఆఖరువరకు అప్పులపై అపరాధపు వడ్డీ లేదు!

నెల్లూరు శాసనసభ్యులు జిల్లా రైతాంగానికి ఒక గొప్ప సహాయాన్ని సాధించుకొని వచ్చారు. వ్యవసాయాభివృద్ధి బ్యాంకు అప్పులు, ఐ. ఎం. ఎస్. రుణాలు వగైరాలపై జూలై 1 తేది వరకు అపరాధపు వడ్డీ లేకుండా వసూలు చేయాలని, శాసనసభ్యుల నివేదనమీద, ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఉత్తరువు చేశారు. ఆ ఉత్తరువు జిల్లా అధికారులకు అందవలసి ఉంది.

గత సంవత్సరం తుపాన్ కారణంగా వాయిదా వేయబడిన వ్యవసాయాభివృద్ధి బ్యాంకు ముఖాల వసూలును మరొక సంవత్సరం పొడిగించవలసిందిగా కూడా శాసనసభ్యులు కోరారు. అది ప్రభుత్వం నేరుగా చేయగలిగిందికాదని, తాను రిజర్వు బ్యాంకు వారితో మాట్లాడి ఆ సహాయం కూడా జరిగేట్లు ప్రయత్నించగలనని ముఖ్యమంత్రి చెప్పారు.

భూమిశిస్తుకు సంబంధించి శాసనసభ్యులు ఏమీ కోరినట్లులేదు. అంటే భూమిశిస్తు అపరాధపువడ్డీలేకుండా అప్పుల బకాయిలు జూన్ 30 తేదిలోగా చెల్లించవలసిన్నమాట. అపరాధపువడ్డీ అనేది రైతును దిగమింగేదిగా వుంటుంది; అప్పు మొత్తంకంటే వడ్డీమొత్తం చెల్లించడానికి అలవికానంతగా పెరిగిపోతుంటుంది. దీన్ని రెండునెలలపాటులేకుండా చేయడంకూడా గొప్ప సహాయమనే చెప్పాలి.

శిస్తుబకాయి, ముఖాల బకాయిలకాని ఎవ్వరైనా చెల్లించితీరాలి. సకాలంలో చెల్లిస్తే తేలిగ్గా వుంటుంది; చెల్లించకుండా పేరబెట్టుకుంటే అలవిగాకుండా పోతుంది. ఆ నంగతి రైతుకు తెలియనిదికాదు. కాని కొందరు వనతిలేక చెల్లింపులోపెరుకుండితే, కొందరు తాత్సారంతో వాయిదా వేసుకుంటారు.

ఇక్కడొక ధర్మసందేహం. జూలై ఒకటోతేది వరకు చెల్లించేవాటిపై అపరాధపు వడ్డీ లేకుండా చేయడమంటే, అప్పుల బకాయిలు చెల్లింపుకు జూన్ 30 తేది వరకు గడువు పొడిగించినట్లేగదా అనేది ఒకటి; అట్లా గడువు పొడిగించబడినపుడు ఈలోగా అప్పులు చేయకూడదు గదా అనేది ఆ సందేహం. ఇది సహేతుకమైందే. వసూలుతేనే అధికార్లు దీన్ని గమనించి వ్యవహరించడం బాగుంటుంది.

వసూళ్ళలో కొన్నిచోట్ల కొందరు అధికార్లు నొప్పించకుండా, బెదరించకుండా,

—కొరవ 7 వ పేజీలో

Sip, Sip Hurray!

చంద్ర నిప్పుల సూర్యప్రతాపాన్ని
శీతలమయ బాజల్ పానీయంతో
పారద్రోలండి, సేద తీరండి !



విశిష్టతకు సంకేతం !





= బాజల్ =

ఉత్పత్తిదారులు :- నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు

బాజల్

కోలా, అరంజి, సోడా !

Bajal

Cola Pineapple
Orange Lemon
Soda

బాలాజీ
బాట్లింగ్ కంపెనీ

నవలాకు తోట : మైపాడురోడ్డు
నెల్లూరు - 524 002
గ్రామ్స్:- బాజల్, ఫోన్ : 1695

కూల్‌డ్రింక్స్ ప్రపంచంలో
విశిష్ట, వినూత్న సృష్టి

నేపాలీయులు పార్టీపాలనా పద్ధతిని కోరుకుంటారా?

నేపాళంలో జనవాక్యం ఆ సిమున తగినరాజ్యాంగ విధానంపైవిధ్యంచేయలో తున్నది. మహేంద్రుని హయాంలో పంచాయతీ రాజ్యపు ప్రభుత్వ పద్ధతి ప్రవేశించి ఇరవై ఏళ్లు నడిచింది. ఆకాంతి ప్రజలించి. ఈ రెంటికీ ఎంత సంబంధమో నిర్ణయించడం సులభంకాదు. కాని, వీరేంద్రుని హయాం వచ్చేసరికి, ప్రజలకు-గాక-పరిపాలకులకు అమిత అనుకూలమైనవిధంగా పంచాయతీ రాజ్యం నడిచింది గనక,

చుండి జగన్నాథం

పార్టీలద్వారా పరిపాలన వైపుకు దృష్టి మళ్ళింది. రేపటి జనవాక్యంలో ఆ దృష్టి (మళ్ళిన దృష్టి) నెగ్గుతుందనీ, ఆ తర్వాత కోయిరాలా పార్టీ పరిపాలించబోతుందనీ విషయజ్ఞులనేకులు చెబ్తున్నారు. అదంతా ఊహాగానం. పంచాయతీ రాజ్యంపై ప్రజలకు విసుగు పుట్టలేదు. జనవాక్యం అవిధంగానే వుండబోతుందని, లోగడ అయిదుసార్లు నేపాళానికి ప్రధానమంత్రిగా వ్యవహరించిన కీర్తి నిధి విస్తా వాదం.

రాణాల నిరంకుశత్వాన్ని ఎదిరించి పోరాడిన త్రిభువన మహారాజుకు మనం ఆశ్రయమిచ్చాము. అది గర్వకారణం. రాణాల దారుణకాండ అంతమై సాధారణమైన పరిపాలన, ప్రజలకు కంటకంగాని పరిపాలన వచ్చింది. త్రిభువనుని తర్వాత గద్దెనెక్కిన మహేంద్రుడు పంచాయతీ రాజ్యపు సర్కార్ పద్ధతిని ప్రవేశపెట్టినారు. మహేంద్రుని కుమారుడైన వీరేంద్రుని హయాంలో ఆ పద్ధతికి స్వస్తి చెప్పి ప్రజలు పార్టీపాలనా పద్ధతిని కోరుకుంటారేమో చూడాం.

న్యాయానికి పార్టీపాలన - పంచాయతీ పాలన ఒక సమగ్రమైన రాజ్యపద్ధతిలో ఇమిడినప్పుడే, రాజ్యం రాణిస్తుంది, అనుభవంద్వారా ఆ సంగతి అందరికీ తెలుసుంది.

మున్ముందు మనదేశాన, అంతర్జాతీయంగానూ పార్టీలతో ప్రమేయంలేని ప్రజాస్వామ్యం సాధ్యం. దానికి సమయం పడుతుంది. సమస్యల పరిష్కా-

—కొరవ 10వ పేజీలో

సిండికేటుబ్యాంకు — కోట

వేలము నోటీసు

ఇందు మూలముగా ఈ దిగువ కనపరచిన వారికి తెలియజేయడమేమనగా.

వరుస నెం.	అప్పు ఖాతా నెంబరు	అప్పు తీసుకొన్నవారలు వారి చిరునామాలు	అప్పు తీసుకొన్న తేది
1.	జె.ఎల్. 918/75	శ్రీమతి రామిరెడ్డి పుల్లమ్మ W/o చిన్నప్పరెడ్డి, విద్యానగరు (చెందోడు) పోస్టు	14-7-75
2.	,, 619,76	శ్రీ వై. వి. కృష్ణయ్యనాయుడు S/o సుబ్బానాయుడు కొండాపురము గ్రామం ఈశ్వరవాక పోస్టు	1-3-76
3.	,, 1375/76	శ్రీ చింత గింజల వెంకటరమణయ్య S/o వెంకట సుబ్బయ్య ఆముదాల కండ్రిగ, కరిపేడు పోస్టు	31-6-76
4.	,, 22/77	శ్రీ త్రిపురారి శివకుమార్ S/o సుందర శేషము టీచరు పి. యస్. వి. యం. స్కూలు, వల్లిపేడు.	25-1-77
5.	,, 232/77	శ్రీ పాన్నోలు వీరయ్య S/o గురవయ్య వంటివాక.	15-3-77
6.	,, 445/77	శ్రీ దారా మస్తానయ్య S/o రోశయ్య కైలరు, కోట.	24-5-77
7.	,, 601/77	శ్రీ పిల్లేటి రాజగోపాల్‌రెడ్డి S/o సుబ్రరామిరెడ్డి బల్లవోలు పోస్టు.	28-6-77
8.	,, 602/77	శ్రీ మారంరెడ్డి వెంకటశేషరెడ్డి S/o రంగారెడ్డి బల్లవోలు పోస్టు	28-6-77
9.	,, 651/77	శ్రీ డి. ఐక్కయ్య S/o రామలింగయ్య మద్దాలి కండ్రిగ, కేశవరము పోస్టు.	14-7-77
10.	,, 698/77	శ్రీ ముమ్మడి వెంకయ్య S/o రమణయ్య, కేశవరము.	21-7-77
11.	,, 724/77	షేక్ హుమయూన్ S/o బాబాసాహెబ్, కోట.	26-7-77
12.	,, 739/77	శ్రీ బుర్ల సుధాకరరెడ్డి S/o వెంకట సుబ్బారెడ్డి బుర్లవారిపాలెము జాలిరెడ్డి పాలెము పోస్టు	29-7-77
13.	,, 917/77	శ్రీ అనుమారెడ్డి జనార్దనరెడ్డి S/o రామిరెడ్డి బుర్లవారిపాలెము జాలిరెడ్డి పాలెము పోస్టు	7-9-77
14.	,, 969/77	శ్రీ గద్దము వెంకటసుబ్బయ్య S/o పోలయ్య ఊనుగుంట పాలెము	3-10-77
15.	,, 981/77	శ్రీ వర్నాటి ఆనందరెడ్డి S/o వీరారెడ్డి కర్లపూడి సిద్దవరము పోస్టు	4-10-77

మీరు బంగారు వస్తువులను సిండికేటు బ్యాంకు, కోటవారికి కుదువ పెట్టి, సదరు బ్యాంకివారి వద్ద అప్పు తీసుకొనియున్నారని సదరు అప్పులను చెల్లించవలసినదిగా రిజిష్టరు నోటీసు యిచ్చినను మీరు చెల్లించనందున కుదువ పెట్టిన బంగారు నగలను 24—5—1980 తేది శనివారము మధ్యాహ్నము 3 గంటల నుంచి సిండికేటు బ్యాంకువారి ఆవరణములో బహిరంగముగా వేలము వేయబడి, అట్లు వేలములో వచ్చిన మొత్తమును బాకీ మరియు ఇతర ఖర్చులలోనికి జమచేయబడుతుందని తెలియ పరచడమయినది.

పై వేలమును నిలుపుటకు గాని, పాక్షికముగా వేలము జరిపించుటకు గాని లేదా వేలము తేదిని మార్చుటకు గాని బ్యాంకువారికి హక్కుగలదు.

కోట, గూడూరు తాలూకా.

ఇట్లు
మేనేజరు
సిండికేటు బ్యాంకు

ఉన్నమాట—

★ వాయిదాకు సంతోషము-
వసూళ్ళకు ఆయాసమూనా?

★ ఇట్లయితే నూరేళ్లకుకూడా
స్థలాల సమస్య పరిష్కారం కాదు!

శిస్తు, బుణాల బకాయిల వసూళ్ళు ముమ్మరంగా సాగుతున్నాయి. వసూళ్ళు గట్టిగా జరగాల్సిందే; లేకుంటే సర్కారుత్వం ఎట్లా నడుస్తుంది?

వసూళ్ళు నిర్బంధంగా జరుగుతున్నాయనే గోల అక్కడక్కడ వినబడుతున్నది. వసూళ్ళు ప్రారంభమైనప్పుడల్లా ఈ పరిశీలనలు, ఆలజడులు వుండేవే. వీటివల్ల రైతులకుగాని, మరొకరికిగాని మేలు జరుగుతున్నదా అనేది పరిశీలించదగివుంటుంది. ఏదో ప్రత్యేకమైన క్లిష్ట పరిస్థితుల్లోతప్ప, శిస్తుల బుణాల వాయిదా అన్నది రైతుల నెత్తిన భారం వేయడమేనని నా అభిప్రాయం. రాజకీయవాదులు ప్రతిభాభిమానాన్ని పొందడానికి 'వాయిదా' టెక్నిక్‌ను ఉపయోగిస్తుంటారు; తాత్కాలికంగా పీడితబ్బుగా వదలలేదని రైతులు సంతోషిస్తుంటారు. దానివల్ల తమకు మేలు జరిగిందా, కీడు జరిగిందా అనేది అంతా కలిపి ఒక్కసారి చెల్లించవలసిన అవసరం ఏర్పడేవరకు రైతు గమనించలేదు.

గత మే నెలలో తుపాను వచ్చింది. రైతుకు నష్టం జరిగింది; అందులో సందేహం లేదు. కాని ఆ నష్టం ఏ రైతుకు జరిగింది? నిమ్మచెట్ల రైతుకు జరిగింది; అరటి చెట్ల రైతుకు జరిగింది; ఆకుతోట రైతుకు జరిగింది; ధాన్యపుకుప్పలు నురుపిడిచేసుకొనని రైతుకు జరిగింది; పొలంలో పంట కొచ్చిన పైరువున్న రైతుకు జరిగింది; కొట్టాలు, పశువులు పోగొట్టుకున్న రైతుకు

యథార్థవాది

జరిగింది. అటువంటివాళ్ళు రైతుల్లో ఎంత శాతం? మెట్టరాలూకాల రైతులకు తుపాను రాకిడి లేదు; వారికి పంటలు గింజలు నష్టంకాలేదు సరిగదా, తుపాను పేరుతో సహాయం జరిగింది. డెల్టాప్రాంతంలో ఎక్కువమంది రైతులు తుపానుకు ముందే మహసూలు చేసుకొని ధాన్యాన్ని ఇంట్లో పోసుకున్నారు. మీరేచెప్పండి, ఇటువంటి రైతులకు శిస్తు, అప్పుల వాయిదాలు అవసరమా, వారి అభిమానాన్ని చూరగొనటానికి వాయిదావేయడం తప్ప?

—కొరవ 10వ పేజీలో

ఇం. కాం. ఢంకాబజాయించేట్లుంది!

ఈ నెలాఖరులో జరుగనున్న 9 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో నామినేషన్ల ఘట్టం ముగిసింది. ప్రచారపర్వం ప్రారంభమైంది.

అభ్యర్థులకు పార్టీ టిక్కెట్ల కేటాయింపులో కాంగ్రెస్ (ఐ) ఎన్నో చిక్కులను, చీకాకులనుఎదుర్కొనవలసివచ్చింది. టిక్కెట్లలో దరావు సగభాగం వరకు

ఈవారం విశేషాలు

సంజయ్ శిష్యగణం కైవసం చేసుకోవడం వల్ల పార్టీలోని పెద్దతలలన్నీ అసంతృప్తి చెందివున్నాయి. అయితే అమ్మమాట మీరే సత్తా ఎవరికీ లేదుకాబట్టి కోపతాపాలన్నిటినీ దిగమ్రింగి, గుక్కిరి బిక్కిరి అనకుండా కాలంగడిపేస్తున్నారు కాంగ్రెస్ (ఐ) నాయకులు, బహుగుణ ఒక్కడే బయటపడిపోయారు.

ఇతర ఏ పార్టీకూడా ఎన్నికల పట్ల అంత ఉత్సాహం చూపడంలేదు. ఎన్నికల యుద్ధంలో దిగడానికి అవసరమైన సాధన సంపత్తి ఏ జనతాపార్టీకీ తగినంతగా లేకపోవడమే దీనికి కారణం. ఒక జనసంఘ జనతామాత్రం మేకపోతు గాంభీర్యంతో వ్యవహరిస్తున్నది.

ప్రతిపక్షపార్టీల పరిస్థితి ఇట్లా వున్నప్పుడు ఫలితం సంగతి వేరే ఆలోచించనవసరంలేదుకదా! పార్లమెంట్ ఎన్నికల నాటికంటే ఈ తడవ ఇం. కాం. ఇంకా బలం పుంజుకోవడం తథ్యం. ఇదంతావున్నా లేకపోయినా ఓటర్లకు మిగిలిన ఒక్కపార్టీ అదేకదా!

సుఖబచన్ హత్య

సంస్కరణవాద సిక్కులైన నిరంకారీల మతగురువు బాబా గురుబచన్‌సింగ్‌ను ఏప్రిల్ 24 తేదీ ఆయన ఇంటి ముంగిటనే కాల్చిచంపారు. అకాలీలకు, నిరంకారీలకు గల మతపరమైన వైమనస్యాల ఫలితమే ఈ దారుణ హత్య.

ఇది ఒక్క నిరంకారీలనేకాదు, మొత్తం దేశాన్నే కలవరపరచే దుర్ఘటన. ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించలేని దుస్థితికి, దౌర్భాగ్య పరిస్థితికి ఒక ఉదాహరణ.

మణిపూర్ అరాజకం

'విదేశీయుల' సమస్యపై అస్సాంలో ఎంత అహింసాయుతంగా ఉద్యమం నడుస్తుందో, మణిపూర్‌లో అంత అరాజకంగా ఆందోళన జరుగుతున్నది. రాత్రింబవళ్ళు కర్ఫ్యూ విధించినా గృహదహనాలు, మణిపూరేతరులపైన అత్యాచారాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. సైన్యం ఎంత అప్రమత్తతతో వ్యవహరించినా ప్రయోజనం కన్పించడంలేదు. పరిస్థితి ఇట్లావుంది. ప్రభుత్వం తెగిందాకా లాగే ధోరణి మానుకొని ఏదో ఒక పరిష్కారం వెంటనే కనుగొనడం అవసరం.

సంకెళ్ళకు విముక్తి

ఖైదీలను కోర్టుకు తీసుకొని వచ్చే టప్పుడు చేతికి సంకెళ్ళు వేయడాన్ని

—కొరవ 8వ పేజీలో

అలీనోద్యమ నిర్మాత టిటో కన్నుమూత!

యుగొస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో కన్నుమూశారు, నాలుగునెలలపాటు మృత్యువుతో హోరాహోరీ పోరాడి, అలసి, సొలసి నేలరాలిపోయారు.

వెనుకటి తరానికి చెందిన ప్రపంచ నాయకులలో ఆఖరివారు మార్షల్‌టిటో. అతి చిన్నదేశానికి అధిపతి అయినా, మాస్కో ఎర్రకోట నిరంకుశచక్రవర్తి స్టాలిన్‌ను ధిక్కరించి, ఎదురొడ్డిన ధీశాలి టిటో, అమెరికా, రష్యాలు తమ స్వీయ ప్రయోజనాలకోసం ప్రపంచాన్ని రెండు సైనిక శిబిరాలుగా చీలుస్తున్న సమయంలో నెహ్రూతో కలసి అలీనోద్యమం ప్రారంభించి, మూడవ ప్రపంచదేశాలకు అగ్రరాజ్యాల బారినుండి కాపాడిన మహానుభావుడు టిటో, ఆ మహాపురుషునికి మా అశ్రుతర్పణం,

జ్యోతిష్యము

ముఖముచూచి ఉచితముగా చెప్పబడును. గొప్ప హస్తసాముద్రికం కోర్టు, వ్యాపారం, వ్యవసాయము, బుణబాధలు, ఎన్నికలు, ఉద్యోగం ప్రమోషను, ట్రాన్స్‌ఫర్, లాటరీ, బాపులు మరెన్నో విషయాలు మీ రెండు హస్తములుచూచి చెప్పబడును.

ఎ. పుల్లారెడ్డి

అజంతా హోటల్: రూం. నెం. 4, ట్రంకురోడ్ — నెల్లూరు

పుస్తకాలతో పరీక్షలు

విద్యారంగంలో జరుగుతున్నవి ప్రయోగాలు, ఆరంగంలో చేస్తున్నవి మార్పులు చేర్పులు మరే రంగంలోనూ జరగడంలేదు. ఆ రంగంలోవున్నంత అనిశ్చితిస్థితి మరే రంగంలోనూవుండడంలేదు. ఈనాడుకాదు- స్వాతంత్ర్యంవచ్చిననాటినుంచి పరిస్థితి ఈ విధంగానే వుంటున్నది. విద్యామంత్రిమారితే విధానం మారుతుందనే నానుడి ఏర్పడిపోయింది. ఎప్పటికప్పుడు మార్పువస్తున్నందువల్ల అప్పుడుచదువుకొంటున్నవారికి, అధ్యాపకులకు, విద్యాధికారులకుతప్ప ఇతరులకు విద్యారంగంలో ఏపద్ధతి అమల్లోవున్నది అర్థంకాదు. ఇట్లా తరచుగా మార్పులు చేయడంవల్ల విద్యారంగం అస్తవ్యస్తమైపోతున్నది.

మనరాష్ట్రంలో కూడా అనేక మార్పులు జరిగాయి. ఎస్.ఎస్.ఎల్.సి పోయి ఏకవస్త్రాలంచ్చింది; అది అర్థశ్యమై వి.యు.వి. సాహిత్యరూపంచింది; అది మార్చుచెంది ఇంటర్మీడియట్ వెలసింది. రోజుకు రెండు మూడు వున్నపరీక్షలు రోజుకొకటై, తర్వాత రెండురోజులకు ఒకటైంది. ఇవ్వుడు రెండోసంవత్సరపరీక్షలు లేకుండా పాసు; రేపటినుంచి పుస్తకాలతోవ్రాసి ఉత్తీర్ణత. ఈవిధంగా క్షణం చిత్తం క్షణం మాడుగా మారిపోతున్నాయి చదువులు, పరీక్షలూ, వాటితో పాటు స్థాయిలూ!

వచ్చే విద్యాసంవత్సరం నుండి ఇంటర్మీడియెట్ వరకు పుస్తకాలుపెట్టుకొని సమాధానాలు వ్రాసే పరీక్షవద్ధతి ప్రవేశపెట్టబోతున్నారు. దీని విధాన విద్యాధికారులతో కూడిన కమిటీ రూపొందిస్తుందట; దీనితోటాటు వ్రాతసంవత్సరాలలో సమూలంగా మార్పు వస్తుందట. దీనివ్రకారం పరీక్షల్లో పుస్తకాలు పెట్టుకొని సమాధానాలు వ్రాయవచ్చు; అంటే ఇవ్వటివరకు తప్పుగా, నేరంగా పరిగణింపబడుతుండిన కాపీకొట్టడం ఇవ్వుడు చట్టబద్ధం చేయబడుతుందన్నమాట. దీనికి తోడు 'ఇంటర్నల్ అసెస్మెంటు' వద్ధతి ఒకటి కొనసాగుతుంది. అంటే క్లాస్ పరీక్షలు క్లాస్‌లో విద్యార్థినవరి-పీటికి కొన్నిమార్కులు నిర్ణయించబడి, అవి సంవత్సర పరీక్షల్లో వచ్చే మార్కులకు కలపబడుతాయి.

ఇవిరెండూ ఆక్షేపించదగిన సంస్కరణలుకావని మాఅభిప్రాయం. విద్యార్థి పాఠ్యపుస్తకాలు చదవడమే మానేకాడు; వాటినిసహాయమే మరచిపోయాడు గైడ్లవరకే అతనికిలంవాపైపోయింది. అంటే పాఠ్యపుస్తకం చదవడం అతనికి కష్టమైపోయింది; గైడ్లమార్గం అతనికి సులభతరంగా వుంది. అందువల్లనే విద్యాప్రాయి వరిపోయింది; పరీక్ష పాసవడమేకాని, చదువురావడం ముఖ్యంకాకుండా పోయింది. పుస్తకాలుచూచి పరీక్షలు వ్రాసేవద్ధతివల్ల విద్యార్థి కనీసం ఒక్కసారైనా పుస్తకం అద్యంతం తిరగవేస్తాడు; పాఠంతో ప్రత్యక్ష పరిచయం కరగుతుంది. పుస్తకం ముఖంచూడనివాడు పరీక్షలు వ్రాయలేడు; కృత్రిమంగా ఉత్తీర్ణుడు కాలేడు. అందువల్ల ఈ పద్ధతి ప్రయోగార్హమైనదేనవి; పరీక్షలు లేకుండడంకంటే ఇది ఉత్తమమైందని మా అభిప్రాయం.

విద్యార్థుల్లో క్రమశిక్షణ పూర్తిగా నశించింది. అధ్యాపకులంటే భక్తిగౌరవాలు నశించాయి. క్లాసుకురావడం, పాఠాలు వినడంపోయింది. క్లాసురూంలో కాకుండా, స్కూళ్ళు కాలేజీలు వెలుపల కాంక్షేపం చేయడం ఎక్కువైంది. ఈ పరిస్థితిలో మార్పుకు 'ఇంటర్నల్ అసెస్మెంటు' దోహదమిస్తుందని మా అభిప్రాయం. విద్యార్థిని విద్యార్థిగా మార్చడానికి ఈ వద్ధతి ఎంతో సహాయపడుతుంది.

విద్యావేత్తలు, తల్లిదండ్రులు, విద్యార్థులుకూడా కొత్తగా ప్రవేశపెడుతున్న ఈ సంస్కరణనుగూర్చి నిర్మాణాత్మకంగా ఆలోచించాలని కోరుతున్నాము. ★

ప్రగతి

కోవూరు చక్కెర ఫ్యాక్టరీ ఉద్యోగుల గతేమిటి?

కోవూరు చక్కెర ఫ్యాక్టరీ మూతపడింది: జిల్లాలోవున్న ఒక్కగానొక్క లారీ పరిశ్రమకు పుట్టిల్లోనే సంధి కొట్టింది. దాని ముఖాన పోసిన ఏడుకోట్ల రూపాయలు బూడిదలో పోసిన పన్నీరైనాయి; అవిపోతే పోయాయి, నెల్లూరులోని పెద్ద ఫ్యాక్టరీ అన్న సంబరంతో, శాశ్వతంగా ఉపాధి దొరుకుతుందన్న ఆశతో, చక్కెర ఫ్యాక్టరీలో ఉద్యోగానికి కుదురుకున్న యువకులందరికీ ఇవ్వుడు ఉద్వాసన చెప్పారు; వారినందరినీ నిర్దాక్షిణ్యంగా పీకిన పడేశారు. తిరిగి మళ్ళీ వారికి ఉద్యోగం దొరకడం ఎంత కష్టమో, అందరికీ తెలిసిందే. అందుకు ఏడాది పట్టవచ్చు. ఇంకా పైనే కావచ్చు. ఉద్యోగం దొరికిందన్న భరోసాతో సంసారం, గింసారం ఏర్పరచుకున్న యువకులు ఇవ్వుడేం చేయాలి? వారిగతేమిటి?తలచుకుంటే కన్నీరు తెప్పించే విషయాలివి.

చక్కెర ఫ్యాక్టరీ విషయంలో మనవారి అధికారులు, కాననసభ్యులు, అఖరకు మనమంత్రులు దానిర్మాణ్యధానంతో వ్యవహరించారు; వ్యవహరిస్తున్నారు. కనీసం ఈ నిరుద్యోగ యువకుల దుస్థితి గురించి అయినా వారు ఆలోచించడం, వారికి ఏదైనా ప్రత్యామ్నాయపు ఉపాధి కల్పన చేయడానికి ప్రయత్నించడం అవసరం.

నెల్లూరు -యేటూరు రామానుజస్వామి

వైల్వే బ్రిడ్జి రోతగా వుంది

సౌత్‌స్టేషన్ అండర్ బ్రిడ్జి పరమ రోతగా, భీకరంగా వుంటున్నది. ఈ బ్రిడ్జి కట్టడంలోనే రైలుపట్టాల క్రింద భాగం పడిపోయారు. తర్వాత రేకులు తీసుకొచ్చి మూతవేశారు. ఇవ్వుడారేకులు శిథిలమై పోయాయి. మొన్న సౌత్‌స్టేషన్‌లో ఒక రైలు ఆగివుంది; దాని ఇంజన్ సరిగ్గా బ్రిడ్జి మీదకు వచ్చివుంది; అప్పుడాబ్రిడ్జి క్రింద బోతున్న మామీద పిళ్ళు పడ్డాయి. అవి చప్పిళ్ళు కాబట్టి సరిపోయింది; పలపలకాగే ఉడుకునీళ్ళు అయివుంటే ఒళ్ళు బొబ్బలెక్కిపోయి వుండేది కదా?

పిచ్చోడు, రైలులోమంచి బొగ్గుది, మలమూత్రాదులతూడా పడే అవకాశం వుంది. అప్పుడాబ్రిడ్జిక్రింద తిరిగే పాదచారులగతి ఏమిటి? పనిమీదపోయే ప్రయాణీకులు; వాటినిసహాయమే మరచిపోయాడు గైడ్లవరకే అతనికిలంవాపైపోయింది. అంటే పాఠ్యపుస్తకం చదవడం అతనికి కష్టమైపోయింది; గైడ్లమార్గం అతనికి సులభతరంగా వుంది. అందువల్లనే విద్యాప్రాయి వరిపోయింది; పరీక్ష పాసవడమేకాని, చదువురావడం ముఖ్యంకాకుండా పోయింది. పుస్తకాలుచూచి పరీక్షలు వ్రాసేవద్ధతివల్ల విద్యార్థి కనీసం ఒక్కసారైనా పుస్తకం అద్యంతం తిరగవేస్తాడు; పాఠంతో ప్రత్యక్ష పరిచయం కరగుతుంది. పుస్తకం ముఖంచూడనివాడు పరీక్షలు వ్రాయలేడు; కృత్రిమంగా ఉత్తీర్ణుడు కాలేడు. అందువల్ల ఈ పద్ధతి ప్రయోగార్హమైనదేనవి; పరీక్షలు లేకుండడంకంటే ఇది ఉత్తమమైందని మా అభిప్రాయం.

విద్యార్థుల్లో క్రమశిక్షణ పూర్తిగా నశించింది. అధ్యాపకులంటే భక్తిగౌరవాలు నశించాయి. క్లాసుకురావడం, పాఠాలు వినడంపోయింది. క్లాసురూంలో కాకుండా, స్కూళ్ళు కాలేజీలు వెలుపల కాంక్షేపం చేయడం ఎక్కువైంది. ఈ పరిస్థితిలో మార్పుకు 'ఇంటర్నల్ అసెస్మెంటు' దోహదమిస్తుందని మా అభిప్రాయం. విద్యార్థిని విద్యార్థిగా మార్చడానికి ఈ వద్ధతి ఎంతో సహాయపడుతుంది.

విద్యావేత్తలు, తల్లిదండ్రులు, విద్యార్థులుకూడా కొత్తగా ప్రవేశపెడుతున్న ఈ సంస్కరణనుగూర్చి నిర్మాణాత్మకంగా ఆలోచించాలని కోరుతున్నాము. ★

ప్రగతి

దోపిడీ వార్తలు

కావలి కొత్తనగర్లలో నీటి ఎద్దడి

తుపాకవగర్, వెంగళరావు నగర్ పేర కావలిలో వెలసిన కొత్తపేటల్లో ఇప్పటికే నీటిఎద్దడి మొదలైంది. ఎంట్రీ నీటి సరఫరాకాకా నీటిపైపుల్ని వంచే ఆలోచన కార్యరూపం ధరిస్తున్న యీ తరుణం మించిపోకుండానే, మునిసిపల్ తదితర అధికారులు ఈ వేదనభరితస్థితిని దృష్టిలో పెట్టుకొని వెంటనే పైపుల్ని వేయించి పుణ్యంకట్టుకుంటారని ఆశిస్తే వచ్చునా? వెంగళరావునగరులోని అధ్యాపకుడు ప్రయివేటు పైపులకు సకాలంలో రొక్కం చెల్లించగలిగిన స్థితిలో వున్నాడు కూడా. ఇక తుపాకవగర్ వేదన వేరు

—కొరవ 7 వ పేజీలో

M.B.,B.S. (Entrance)

&

B.E. (Entrance)

Classes from 26-5-80

Reserve your seat for

1 Batch

RAJU TUTORIALS

Head Office :
Near V. R. Coellge
NELLORE

Phone : 1843

Branch :
Opp. Fish Market
NELLORE

శ్రీ సర్వోదయ ఎడ్యుకేషన్ కమిటి

నెల్లూరు

ఆర్. టి. సి. బస్టాండునకు ఎదురుగా, గ్రాండ్ ట్రంకురోడ్డుకు పశ్చిమముగా మా స్థలములో మేము నిర్మించబోవు మూడంతస్తుల షాపింగ్-కాంప్లెక్స్‌లో గ్రౌండుఫ్లోరు, ఫస్ట్‌ఫ్లోరులలో మీకు అనువైన షాపునుగాని, ఆఫీసునుగాని వెంటనే రిజర్వు చేసుకొనవచ్చును.

గోడౌన్ అవసరమైనవారు వారంరోజులలో సంప్రతించండి.

ఒక్కొక్క యూనిట్ వైశాల్యము- 240 చ. అ. (20/12)

—వివరములకు—

శ్రీ డి. బాలగోపాలరావు
కార్యదర్శి
శ్రీ సర్వోదయ ఎడ్యుకేషన్ కమిటి
బారతీ మార్కు - ట్రంకురోడ్డు - నెల్లూరు

ఆర్కిటెక్ట్ మరియు ఇంజనీర్
టి. మల్లికార్జున్ బి. ఇ. యమ్. ఐ.ఇ.
రవిచంద్ర కన్‌స్ట్రక్షన్స్, పేరేచర్ల - నెల్లూరు

శ్రీ సి. సి. సుబ్బారాయుడు
కార్యదర్శి మరియు కరస్పాండెంట్
శ్రీ సర్వోదయ కాలేజి.
పోళ - 1880

కంబ రామాయణం ద్రవిడ సంస్కృతికి దర్పణం!

రామాయణాలన్నిట్లోకీ ప్రసిద్ధమైన కంబరామాయణాన్ని పూతలపట్టు శ్రీరాములురెడ్డిగారు అనువదిస్తే, దాన్ని కళాప్రపూర్ణ వదరపూరు కోదండరామరెడ్డిగారు వచనీకరించారు. ఆయన ఆంధ్రీకరణ ఎంత స్వతంత్రంగా వుందో, ఈయన వచనీకరణ అంత సహజసిద్ధంగా ఉంది, తమిళం ఎరిగినవారు చెప్తుంటేనే, కంబన్ రచనలోని సొగసులు చవులూరిస్తాయి. వాటినన్నిట్నీ తన పద్యశిల్పంలో హృద్యంగా మలిచారు శ్రీరాములురెడ్డిగారు ఆ పద్యకావ్యంలోని సొగసులన్నిట్నీ యథాతథంగా గద్యీకరించారు కోదండరామరెడ్డిగారు. పద్యరచనలో శ్రీరాములురెడ్డిగారంతటి ప్రజ్ఞాధురీణులో, గద్యరచనలో కోదండరామరెడ్డిగారంతటి వర్తిలరాలి.

కోదండరామరెడ్డిగారి 'కంబరామాయణా'న్ని మొన్న 23 తేది గూడూరులో సంస్కృతి సమ్మేళనాధ్వర్యాన దు.నా.రె.

సాహిత్య సభలు

హాల్లో జరిగిన పొన్నలూరు కోటారెడ్డి వర్ధంతి సభలో డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు ఆవిష్కరించారు. ద్రవిడ సంస్కృతికి దర్పణం కంబరామాయణం- అన్నారు గోపాలరెడ్డి. పరిశీలింపదగినమాట.

సభను శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి అధ్యక్షించారు. మరుపూరువారి అనువాద శైలిని, వచనరచనా ప్రాగల్భ్యాన్ని ఉగ్గడించారు శ్రీ ముదిగొండి కొండమాచార్యులు. తెలుగుదేశం మరచిపోతున్న పదాపద శబ్దాలు ఆయన రచనలో కానవస్తాయని, కంబరామాయణంలో తెనుగుతనం తొణికిసలాడుతూందని, ఆయనన్నారు. కంబరామాయణ వచనీకరణలో ప్రాచీన సంప్రదాయం, మాండలిక పద ప్రయోగాంతో పాటు ఆధునిక శైలినిగూడా చూడగల్గారు వి. ఆర్. కాలేజి లెక్చరరు డాక్టర్ సి.వి. రామచంద్రరావు.

స్వర్గీయ పొన్నలూరు కోటారెడ్డిగారి

—కొరవ 8వ పేజీలో

పెండ్లిండ్లు

శర

డి. ఎస్. రెడ్డి

మితభాషి, మృదుభాషి, సరళస్వభావి, అనాసక్తయోగంలో లబ్ధకీర్తియుడు, క్రమబద్ధమైన అలవాటులుగల సంస్కారి కోటేశ్వరతుడు దొడ్ల శ్రీనివాసులురెడ్డిగారి తనయుడు భాస్కర; చిత్తూరు శ్రీ పి. వెంకటమునిరెడ్డి తనయ అనూరాధకు గత 27 తేది తిరుచానూరులో వివాహం జరిగింది.

ఈ సందర్భంలో శ్రీ డి. ఎస్. రెడ్డి 30 తేది నెల్లూరులోని తన నివాసంలో విందుజేశారు.

గూడూరు పెండ్లి

మైకా వ్యాపారస్తులైన, పట్టాభి వృద్ధి కార్యక్రమాలలో, సంఘసేవా కార్యక్రమంలో అత్యంత శ్రద్ధాసక్తులు ప్రదర్శించే సహృదయుడు శ్రీ నెలబల్లి సుబ్బారెడ్డి కుమార్తె భవానికి ఎం. కాం., వెంకటగిరి తాలూకా గొట్టిపాడువాసి శ్రీ పార్లపల్లి వెంకటనరసారెడ్డి కుమారుడు రవణారెడ్డికి ది. ఏ. 30 తేది గూడూరు టి. టి. డి. సత్రంలో పరిణయం జరిగింది.

మంత్రి జనార్ధనరెడ్డి దంపతులు కూడా హాజరైనారు.

అక్కంపేట వివాహం

- నిరాడంబరతకు, నిండుహృదయానికి ప్రతీకగావుండిన అక్కంపేట మాజీ సర్పంచ్, ప్రేమాభిమానాలుకలిగిన 'ఆమీనా రైతు' పాలకుడు స్వర్గీయ మునుసూరు నారపరెడ్డి కుమారుడు, పౌరవ చురుకుదనం మంచితనం కలిగిన యువకుడు రామకృష్ణారెడ్డికి; కురుగొండ మునసబు, శ్రీ గూడూరు దశరథరామరెడ్డి కుమార్తె అరుణకు మే 2 తేది నెల్లూరు శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో వివాహం జరిగింది.

నిర్మల పెండ్లి

పేరులోనే వుందో, ప్రతిభలోనేవుందో జాతకంలోనే వుందోకాని వ్యాపారంలో ఆదృష్టశాలురనదగిన బండి సోదర మధ్యముడు, కాఫీ విభాగస్థుడు, వావిలేటిపాడు సర్పంచ్, నిష్కపటి శ్రీ బండి రామస్వామిరెడ్డి పుత్రిక రాజేశ్వరి బి.ఎస్.సి.కి బుర్లావారిపాలెం, స్వర్గీయ బుర్లా కోదండరామరెడ్డి పుత్రుడు, ఇరిగేషన్‌శాఖ జూనియర్ ఇంజనీరు పెంచలరెడ్డి బి.ఇ.కి 7 తేది శ్రీ వెంకటేశ్వర కల్యాణమండపంలో వివాహం జరిగింది.

మద్రాసు పెండ్లి

స్వర్గీయ కాకాణి చంద్రశేఖరరెడ్డి మనుమరాలు, శ్రీ రేబాల రామచంద్రారెడ్డి దౌహిత్రి, నవనవోన్మేషమైన వయస్సులో, మైకావ్యాపారమహర్దశలో నిర్దయగా విమానప్రమాదం బలిగొన్న మల్లికార్జునరెడ్డి కుమార్తె శోభన; కట్టువుత్తూరు శ్రీ కె. ఎస్. కృష్ణమూర్తి కుమారుడు ప్రసన్నతో 2తేది మద్రాసు ఆబట్స్‌బరీలో వివాహం జరిగింది.

చంద్రహాస్ కుమార్తె

గండవరం శ్రీ ఉదయుకేశ్వర దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ శిరిపురం చంద్రహాస్ పుత్రిక లక్ష్మీప్రభకు; కట్టువపల్లె స్వర్గీయ దుష్యూరు సుబ్బారెడ్డి పుత్రుడు, చెనిసన్ హైడ్రాలిక్స్ కంపెనీ హైద్రా

—కొరవ 11వ పేజీలో

ఇల్లు అమ్మబడును

నెల్లూరుజిల్లా, గూడూరులో, మాళవ్యానగరు పోస్టాఫీసు సమీపములో ప్రస్తుతం డివిజనల్ కో ఆపరేటివ్ ఆఫీసు నెలకొనివున్న భవనము అమ్మబడును. ఆసక్తికలవారు వివరములను వి. భాస్కరరావు, నాగపల్లి స్టోర్స్, బజారువీధి, గూడూరు నుండి పొందవచ్చును.

—మ. వెంకటరమణయ్య

Gram: Nut Powder
Phones: Factory: 785 Residence: 786 Shop: 796

పిటివస్కతో తయారవుతున్న వస్కపొడి

నిర్మల ఒక్కటే

25 ఏండ్లుగా రుచి శుచితో ప్రఖ్యాతి గాంచినది! జీర్ణశక్తికి శ్రేష్ఠమైనది.

నిర్మలనట్ పౌడర్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెని
ట్రంకు రోడ్, నెల్లూరు-1

గ్రంథ సమీక్ష

మానవారణ్యం

[టి. సి. కొండయ్య ప్రచురణ: నవోదయ పబ్లిషర్స్, నెల్లూరు వెల: 14 రూ.]

సాహిత్య ప్రక్రియలలో నవలకు విశేష ప్రాధాన్యం ఉంది. పత్రికలు పోటీలుపడి నూతన రచనలను ప్రోత్సహిస్తున్నాయి. రచయిత్రులు, రచయితలు పోలోమని వ్రాసేస్తున్నారు. దమ్మునో, వృద్ధునో సెంటిమెంట్సు ఉండేకథలు యువతీయువకులను అధికంగా ఆకర్షిస్తున్నాయి. సమకాలీన జీవితంపై వాస్తవచిత్రణలు అరుదుగా కానీ రావడంలేదు. ఇది నిజంగా దురదృష్టకరం. చైతన్యవంతులైన ఏ కొద్దిమందో వ్యవస్థాపరంగా రచనలు సాగిస్తున్నారు. రచయిత వాణిజ్యపంటిల్లాటి వెళ్ళనందునే చౌకబారు నవలలసృష్టి పుంఖానుపుంఖంగా జరుగుతున్నది. సామాజిక దృక్పథం, జిజ్ఞాసను పెంచే నవలలు కరువుకావడం మన రచయితల, పాఠకుల స్థాయికి, అభిరుచికి నిదర్శనమని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తిలేదు. జీవితసమస్యలపట్ల, రాజకీయ సామాజిక పరిస్థితులపట్ల సరైన అవగాహన ఉన్నవారే మంచిరచనలు చేస్తున్నారు. ఇతరులు ప్రయత్నించినా అవిక్కృత్రిమంగాను, అష్టావక్రంగాను తయారౌతున్నాయి.

'మానవారణ్యం' నవలలో కథావస్తువు సమకాలీనం, గత మువ్వదేండ్లుగా ప్రగతి సాధనకు దేశంలో ప్రణాళికలు అమలు జరుగుతున్నాయి. కాని ఈ క్షీరసాగర మధనంలో ఫలితాలు కొద్దిమందికే దక్కుతున్నాయి. తెలివిగా అవకాశాన్ని వినియోగించుకున్నవారు తెల్లవారేసరికి కోటికి పడగలెత్తుతున్నారు. అట్లా ప్రగతి లాటరీలో శ్రీమంతుడైన శ్రీమన్నారాయణ పెద్దమనిషి వేషం కప్పుకొని పురప్రముఖునిగా చలామణవుతూ హత్యలు, దొంగవ్యాపారాలు సాగించడం, చివరకతని ఆట కట్టడం యీ నవలలో ఇతివృత్తంగా గ్రహించబడింది.

నవలారచయిత శ్రీ టి.సి. కొండయ్య పేరెన్నికగన్న. వివిధ రాజకీయసిద్ధాంతాలను కాచి వడబోసిన ప్రతిభాశాలి. స్వయంగా ఎన్నో పోరాటాలలో పాల్గొని కల్పితాలు వాస్తవాలతో సమ్మిళితం చేసిన రాజకీయనాయకుడు. రచనావ్యాసంగంలో అర్హత, సమర్థతగల యీ రచయిత నేటి సామాజిక అవ్యవస్థను నవలలో సూటిగా, ధాటిగా, చర్చించారు. మానవసంఘాన్ని పీడిస్తున్న తిమ్మరాన్ని బహిరంగంచేశారు.

నవలకు మానవారణ్యం అనే పేరు బాగా నప్పింది. అడవిలో ఎన్నిరకాల చెట్లు వున్నాయో, ఊళ్ళలో అన్నిరకాల మనుషులు, కులాలు, కుట్రలు, కుతంత్రాలు, స్వార్థం బలిసిన మనిషి కోటి మానవులకే పీడగామారుతున్నాయి. పీక్కుతిన్నా అరణ్యంలోని క్రూరమృగాలే నయం అని రచయిత ఆవేదనపడ్డారు. సమాజంలో పీడితులు లేకపోలేదు. కాని వారు బాగా అణగారిపోతున్నారు. యువతరం, మానవత్వం లేని వనవిదుల రంగులో కల్తీరహితంగా మారుతూ, విజ్ఞానాన్ని కూడా తమ స్వార్థ ప్రయోజనాలకు పెట్టుబడిగా వాడుకొంటున్నారని రచయిత వాపోతున్నారు.

నవల మంచిఎత్తుగడతో ప్రారంభమైంది. నెల్లూరులో 'గుండ్లమ్మ' కు ఆర్భాటంగా స్వాగతసత్కారాలు ఏర్పాటు కావడం, అమ్మవారి సందర్శనం సందట్లో శ్రీమన్నారాయణ నగరంలోకి తరలించి పట్టపగలు నట్టనడిరోడ్డుమీద సుందరమ్మ అనేదానిక పితంతువును యుక్తిగా

....కొరవ 11వ పేజీలో

రూపానికి రూపం-గుణానికి గుణం!



ఫిలిప్స్ వేలియంట్ 4 బ్యాండ్లు
• పుశ్ ఫాయిల్ ప్రింటెడ్ గ్రిల్
• పైక్ కంట్రోల్స్
• గ్రామ్ పుష్ బటన్లు
• సులభంగా కరంటుకు మార్చుకోవచ్చు

రూ, 595/-

సాయినాథ్ అండ్ కంపెని
స్థాపితం : 1939 నెల్లూరు ఫోను : 78

త్వరపడండి! పరిమితంగానే వున్నాయి!

khaitan fans

"ఖైతాన్" ఫ్యానులు

సరసమైన ధరలలో లభిస్తాయి.

—సేల్స్ అండ్ సర్వీసు—

బాబు ఎలక్ట్రానిక్స్
కావు వీధి - నెల్లూరు
ఫోను : 1212

సమాజంలో దగాపడిన చెల్లెళ్లకోసం

నెల్లూరులో రెండు సంస్థలు

స్త్రీల పాలిటెక్నిక్ - సేవాసదన్

మన తీరని కోరికం పొడుగాటి జాబితా లోంచి రెండిట్ని తొలగించెయ్యవచ్చు. ఒకటి- స్త్రీల పాలిటెక్నిక్, వరొకటి- సేవాసదన్.

స్త్రీల పాలిటెక్నిక్కు- హెచ్చుతక్కువ రెండేళ్ళ క్రితమే శ్రీ అల్లారెడ్డి శ్యామ సుందరరెడ్డి తన అత్తగారు స్వర్గీయ దువ్వూరు రమణమ్మగారి స్మృత్యంకంగా లక్ష రూపాయల విరాళం ప్రకటించారు. దానిమీద నిరుడు రాష్ట్ర ప్రభుత్వం లక్ష 75 వేల రూపాయలు మంజూరు చేసింది. అందులో ఇరవైవేలు కాలేదు ఖర్చుచేసి, కుర్చీలు బెంచీలు కొన్నారు; అంతలోనే మార్చినెల దాటడం, ఆ మంజూరైన నిధికి కాలదోషం పట్టడం జరిగాయి.

తిరిగి యిప్పుడు ప్రభుత్వం 2 లక్షలా 50 వేలు మంజూరు చేసింది. దీంతో భవన నిర్మాణం జరగాలి.

ఈ పాలిటెక్నిక్‌లో మూడు కోర్సు లుంటాయట. అచ్చు-ప్రింటింగ్, అద్దకంలో తర్ఫీదు; టెలివిజన్, రేడియో రిపేరు చేయడంలో శిక్షణ; గడియారాలు బాగు చేయడం నేర్పించడం. రెండేళ్ళపాటు శిక్షణిస్తారు. ఒక్కొక్క ట్రేడ్ విభాగంలో పదహారేసి మంది స్త్రీలను-18 ఏళ్ళు పైబడినవార్ని మాత్రం చేర్చుకుంటారట.

జూన్‌లో ప్రారంభం

వాళ్ళకు భోజన వసతులతోపాటు, గుడ్డలు కూడా ఉచితంగా స్త్రీ సంక్షేమశాఖ వారు సమకూరుస్తారట. అంటే ఏటా 48 మంది స్త్రీలు-పేదస్త్రీలు - తమకాళ్ళమీద తాము నిలబడగల్గేట్టు ఈ సంస్థ తర్ఫీదు యిస్తుం దన్నమాట.

దీనితోపాటు రాబోతున్న మరొక సంస్థ అనాథ స్త్రీ శరణాలయం, పతితలు, భ్రష్టలు, బాధాసర్పద్రష్టలూ అయిన అనాథస్త్రీలకు చల్లనినీడనిచ్చే ఈ సేవా సంస్థకు బాలకృష్ణారెడ్డి స్మారకనిధి పాది కల్పిస్తుంది - నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారి మరణానంతరం ఏర్పడిన ఈ స్మారకనిధి ఇన్నాళ్ళూ పెరిగానే వుంది; ఇప్పటికి తనవిధి నిర్వర్తించడానికి పూనుకున్నది. ఆనిధిలోంచి లక్ష రూపాయలు యిస్తున్నారు సేవాసదన్‌కు. బాలకృష్ణారెడ్డిగారి పేరనే నెల్లూరులో ఏర్పడబోయే ఈ సేవాసదన్‌లో దిక్కులేని వితంతువులు, 'జనులచేత తిరస్కృతులు, సంఘానికి బహిష్కృతులు' అయిన అనాథ అభాగ్యులు వందమంది ఉంటారు. వాళ్ళను ఈ సేవాసదన్ స్వతంత్రజీవను లుగా రూపొందించి పంపుతుంది. చదువు చెప్పిస్తారు. 7 తరగతిదాకా క్లాసు లుంటాయి. 10వ తరగతి పరీక్షకు కూచొనే వారికీ శిక్షణిస్తారు; తర్వాత బాలసేవికలుగా తర్ఫీదు చేస్తారు. కొందరికి టైపు నేర్పిస్తారు; మరికొందరికి గుడ్డలు కుట్టడం వగైరా చేతివృత్తులలో శిక్షణిస్తారు.

—కొరవ 10వ పేజీలో

కావలి శిస్తువసూళ్లలో రెవిన్యూ ఉద్యోగుల దౌర్జన్యాలు

కావలి తాలూకా కాయిపేటలో శిస్తు వసూలుపేరిట రెవిన్యూ అధికారులు జబర్దస్తీగా, దౌర్జన్యంగా ప్రవర్తించారట. మొన్న 28 తేది కావలినుండి యిద్దరు డిప్యూటీ తహసిల్దార్లు, ఒక ఆర్. ఐ., తదితర రెవిన్యూ సిబ్బందితో శిస్తు వసూలుకు కాయిపేటకు పోయారట. ఊళ్లోకి వచ్చీరాగానే మాటా పలుకులేకుండా ఇళ్ళలోకిదూరి చెంబు తపేలా బయటవిసిరేశారట; పశువులను వీధిలోకి తోలేశారట. అప్పుడు యిళ్ళలో మగవాళ్ళెవరూలేరట. ఆడవాళ్ళు కొంచెం ఆగమని బ్రతిమిలాడినా అధికారులు విన్పించుకోలేదట.

సాయంత్రం రైతులు వచ్చేసరికి పరిస్థితి ఇదీ! ఇదేమి అన్యాయమని ఒక రైతు అడిగితే, వెంకయ్య అనే బవాను నోరు చేయికూడా పారేసుకున్నాడట. అవసరమైతే పెండ్లాంమెడలో పుస్తెలుకూడా వూడబెరుక్కొనిపోతాం, మాకెవరు అడ్డం వస్తారు అని దురుసుగా మాట్లాడాడట. ఒక

జిల్లా వార్తలు

రైతును మెడబట్టుకొని ముందుకు తోలాడట. దీనితో రైతులు ఎదురుతిరగడం, కొంచెం ఘర్షణ ఏర్పడడంకూడా జరిగింది.

ఏమిటీ జబర్దస్తీశిస్తువసూలుకాకుంటే, జప్తు గిప్తు చేయవలసివస్తే, దానికి యిదా పద్ధతి. ఇంత దౌర్జన్యంగానా వ్యవహరించవలసింది? ఈ ధోరణి మంచిదికాదు. కలెక్టరు జోక్యంచేసుకొని దురుసుతనానికి పాల్పడిన రెవిన్యూ సిబ్బందిని మందలించకపోతే గ్రామాలలో అసంతృప్తి ఆందోళన ఏర్పడ్తాయి.

కావలి పాలపొడి స్వాహా

కావలి జి. వ. హైస్కూల్లో మొన్న 9 బస్తాల పాలపొడి మాయమైపోయింది. వేసిన తాళాలు వేసినట్లే వున్నాయట, వాచ్‌మన్ బయట పడుకొని వున్నాడట, తెల్లారి లేచి చూసేటప్పటికి గదిలోవున్న బస్తాలకు కాళ్ళు వచ్చినడిచిపోయివున్నాయి. ఇంతకు ముందుకూడా ఇదే మాదిరి ఇంద్రజాలంతో ఒక మోటారు, పీటిగోటాలు మాయమైనాయట. ఈ కథ పోలీసు నమ్మిందో లేదోగాని, దర్యాప్తు మాత్రం చేస్తున్నది.

వెలిచర్ల స్వాహా!

కోవూరు తాలూకా వెలిచర్ల బ్రాంచి పోస్టుమాస్టరు సేవింగ్సు బ్యాంకు అకౌంటు క్రింద దాదాపు పదివేలు వసూలుచేసి, రాత్రికి రాత్రి పలాయనం చిత్తగించాడని ఒక గ్రామస్తుడు ఫిర్యాదు చేస్తున్నాడు. డబ్బు చెల్లించిన వారివద్దనుంచి పాసు పుస్తకాలు తీసుకొని తగలబెట్టేడనికూడా అతడి ఆరోపణ. గ్రామస్తులు కలెక్టరుకు ఒక ఆరోపణ పత్రంకూడా సమర్పించారట.

పోస్టల్‌శాఖపై ఫిర్యాదులు వస్తే తంతన్‌గా విచారణజరిపిస్తారు. ఈ ఆరోపణ కలెక్టరుకేకాక, పోస్టల్‌శాఖకుకూడా పంపితే విచారణ జరుగుతుందికదా?

దుగరాజపట్నం రోడ్డు

శ్రీహరికోట రాకెట్ కేంద్రాన్ని కలుపుతూ నాయుడుపేట దుగరాజపట్నం

....కొరవ 10వ పేజీలో

Pacakage Deal

Pay just Rs. 3,800

and

WE INSTALL A CROWN SOLID STATE T. V. AT YOUR HOUSE WITH ALL ACCESSORIES.

NO EXTRA CHARGES

Contact in person .

Digital Data Corporation

20/535, MULAPET

NELLORE - 524 003



2 తేది అంబేద్కర్ జయంతిలో అంబేద్కర్ చిత్రపటాన్ని పుష్పమాలాలంకృతం చేస్తున్న మంత్రి కోనేరు రంగారావు, చివర్న బి. పిచ్చయ్య.

శిస్తులు, కరెంటు బిల్లులు ఇకపై ట్రెజరీలో చెల్లించే ఏర్పాటు చేయబోతారట!

మార్కెట్ పన్ను, కరెంటు బిల్లులు, వాటర్ సెస్సు తదితర వ్యవసాయ పన్ను లన్నింటినీ విడివిడిగా కాకుండా ఒకే సంస్థ ద్వారా వసూలు చేయాలనే ఆలోచన వున్నదని, బహుశా ట్రెజరీలకే ఆ బాధ్యత అప్పగించవచ్చునని రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి అన్నారు. మొన్న 1 తేది జి. వ. సమావేశ మందిరంలో జరిగిన రాష్ట్ర ట్రెజరీ సబార్డినేట్ సర్వీస్ అసోసియేషన్ సదస్సులో ఆయన ఈమాట చెప్పారు.

ఇది కేవలం యోచన మాత్రమే. ఆచరణలోకి వచ్చేసరికి ఎ తకాలం పడ్తుందో చెప్పలేము. అయితే దీనివల్ల రైతులకు అదనంగా కలిగేలాభం ఏమి వుంటుంది? ట్రెజరీ ఆఫీసంటే అసలేదిపుట్ట. రూపాయి చలానా కట్టరావడానికి అరరూపాయలు ఖర్చు చేయవలసి వస్తున్న రోజులివి. ఆ కాలంలో పన్నులు చెల్లించవలసివస్తే, తిరుగుడికి, ఉద్యోగుల ముడుపులకి కలిసి తడిసి మోపెడు అవదా?

అది అటుంచండి, ఈ ట్రెజరీయుల సదస్సు రాష్ట్రస్థాయిలో జరిగింది. అన్ని ప్రభుత్వ శాఖలమాదిరి వీరికి ఆంధ్ర, తెలంగాణాభేదంలేదట అందువల్ల దాదాపు అన్నిజిల్లాలనుంచీ ప్రతినిధులు హాజరయ్యారు. నెల్లూరు ట్రెజరీసంఘం అధ్యక్షుడు శ్రీ శివరామదాసు సదస్సును అధ్యక్షించారు. పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఎం. పెంచలయ్య, శాసనసభ్యులు సి. వి. శేషారెడ్డి డాక్టర్ సుందరరామరెడ్డి, రాష్ట్ర ఎన్జీవో సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ జి. రామమూర్తి తదితరులు మాట్లాడారు.

సభలు సమావేశాలు

నెల్లూరు సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. లక్ష్మయ్య మంత్రికి స్వాగతం చెప్పి, ఒక వినతిపత్రం సమర్పించారు. కొత్త తాలూకాలలో కొత్త సబ్ ట్రెజరీ ఆఫీసులు ప్రారంభించాలని, ట్రెజరీ ఉద్యోగుల

-కొరవ 10వ పేజీలో

శ్రీ టి. వి. రమణారెడ్డి షష్ఠిపూర్తి

వి. ఆర్. కాలేజి మేనేజరుగా పదవి విరమణ చేస్తున్న మన అప్తుడు, అశేష శిష్యకోటికి మార్గదర్శి శ్రీ టి. వి. రమణారెడ్డి షష్ఠిపూర్తి తే 4-6-1980 జరుపదలచి, మీకు ఆ విషయం తెలియపర్చాము. షష్ఠిపూర్తి సన్నాహాలు జరుగుతున్నాయి; నిధిసేకరణ యత్నాలుకూడా ప్రోత్సాహకరంగానే ఉన్నాయి.

వ్యవధితక్కువగావుండిగనుక, మీరు పంపదలచుకున్న మొత్తాన్ని ఈనెల 15వ తేదీలోగా ఈక్రింది చిరునామాకుపంపి సహకరించవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

సెక్రెటరీ

టి. వి. రమణారెడ్డి షష్ఠిపూర్తి కమిటీ

16/954, సోమశేఖరపురం

నెల్లూరు (ఫోన్: 1286)

నెల్లూరు నలుచెరగుల్లో
విమర్శకుడు

ముందు ఆపండి!

నెల్లూరు తాలూకా వేంటూరు గ్రామస్థులు ఆందోళనగా వున్నారు. మునుసూరు వారిపాళెంనుంచి తమ గ్రామానికి నేరుగా 1½ మైళ్లలో రోడ్డు అవుతుందట; కాని చుట్టుతిప్పి 4½ మైళ్ళు వేయతలపెట్టారట. కలెక్టరుకు, జి. వ. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు చెప్పుకున్నా, అడ్డంకి తిరుగుడురోడ్డునే ఖాయంచేసి, ఎవరికో కాంట్రాక్టుఇచ్చి, అగ్రిమెంటుచేసి, గుర్తులు పెట్టడానికి ఇంజనీర్లుకూడా పోయారట.

ఇది అసాకర్యమని, ఎవరో వ్యక్తులకు లాభం కల్గించడానికి గ్రామానికి అన్యాయం చేస్తున్నారని గ్రామస్థులు ఘోషిస్తున్నారు. ఈ పెద్దదవు ప్రతిపాదనను ప్రతిఘటించడానికి వారి సమాయత్తతకూడా కనబడుతూంది.

కలెక్టర్ ప్రసాద్ గారూ! మీరు స్వయంగా చూడండి, ఆ గ్రామస్థులకు ఏది అనుకూలమో, ఏది తక్కువ వ్యయమో పరిశీలించండి; మీరు ఎట్లా సమంజసమనుకుంటే అట్లా చేయండి; అప్పటివరకు పని ఆపించండి.

గ్రామస్థులు చెప్పేదం 4½ మైళ్ళ రింగు రోడ్డు మునకప్రదేశమట; వర్షాకాలం నిరుపయోగమట; అదికూడా పరిశీలించదగివుంది.

అసలు లక్ష రూపాయలపని; టెండర్లు పిలవకుండా నామినేషన్‌మీద ఇవ్వడమేమిటి?

కొత్త తాసిల్దార్లు

కొత్త తాలూకాలు ఏర్పడిన ఆరునెలలకు తాసిల్దార్లను నియమించారు. తొందరగా జరిగినట్లే! నాయుడుపేటకు శ్రీ వి. హెచ్. రాధాకృష్ణమూర్తిని, ఇందుకూరుపేటకు నెల్లూరు తాసిల్దారుగావుండిన ఎస్. ఎ. బాషాను వేశారు.

టవుణ్ణాకేనా చక్కెర?

టవుణాకు చక్కెర ప్రతినెలాఇస్తున్నారు; పల్లెలకు మాత్రం మూడునెలలకొకసారి పంపకం చేస్తున్నారు. డిసెంబరులో, మార్చిలో ఇచ్చారు. ఇప్పుడు మేలో పర్మిట్లు ఇచ్చారు; ఇంకా పంపకం జరగలేదు.

చక్కెర అవసరం పట్టణ వాసులకేనా? కాకి గ్రామీణ నాగరికులు వారేనా? చెప్పండి కలెక్టరుగారూ!

ఇదేమి అబంధర?

పొదలకూరు కొత్తజూనియర్ కాలేజికి ఈ సంవత్సరం పరీక్షకేంద్రం ఇవ్వలేదట. ఆకాలేజికిచెందిన దాదాపు మున్ఫయి మంది విద్యార్థులు రాపూరు కేంద్రం కోరుకున్నారట. అయితే వాళ్ళకు రాపూరు ఇచ్చిందీ, మరేపూరు ఇచ్చిందీ తెలియచేయలేదట.

నిన్న 8 తేది ఉదయం పొదలకూరు జూనియర్ ఇంటర్ విద్యార్థులు రాపూరు జూనియర్ కాలేజికి పరీక్ష రాయడానికి వెళ్తే, అక్కడ తమ సెంటర్ అదికాదని, నెల్లూరు వి. ఆర్. కాలేజి అని తెలిపిందట. ఇక అప్పుడు రాపూరు నుంచి నెల్లూరు వచ్చేదెంది? పరీక్షకు సకాలానికి అందుకొనేదెంది? పరీక్ష రాసేదెంది? పాపం, ఆ విద్యార్థులు ఉత్తపుణ్యానికి ఒక పరీక్ష పోగొట్టుకొని లబోదిబో మంటున్నారు. మన ఇంటర్మీడియట్ బోర్డు ఎంత అంటర్దాప్ఫరుగా వ్యవహరిస్తుందో ఈ ఒక్క ఉదాహరణ చాలు.

పొదలకూరు విద్యార్థులకు ప్రత్యేకంగా 8 తేదినాటి పరీక్ష మళ్ళీపెట్టడం న్యాయం.



రాపూరి గ్రామాధికార్ల సంఘాధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన శ్రీ దేవళ్ల దశరథరామరెడ్డి

అల్లూరు కేంద్రం నెల్లూరు

పరీక్ష కేంద్రంగా అల్లూరు కాలేజిని రద్దుచేసి, నెల్లూరు సి. ఎ. ఎం. హైస్కూలును ఏర్పాటు చేశారట. విద్యార్థులకు ఇబ్బందే; కాని పరీక్షలు జరపడం అసాధ్యమనే వాతావరణాన్ని కల్గించినపుడు, గ్రామస్థులు నిర్లిప్తంగా ఉన్నపుడు, విద్యాశాఖాధికార్లు ఇంతకంటే ఇంకేమి చేయగలుగుతారు?

చౌటపాళెంలో పోలీసుస్టేషన్

కక్షల కార్పణ్యాలతో అరాజకం పాలైన చౌటపాళెం గ్రామంలో మొన్న 6 తేది ఒక కొత్త పోలీసుస్టేషన ఏర్పాటు చేశారు. ఇందులో ఒక ఎస్.ఐ, ఒక హెడ్ కానిస్టేబిల్ 8మందికానిస్టేబిళ్ళు వుంటారు.

ఈ స్టేషనును 'ప్యూనిటివ్ పోలీసు స్టేషన్' అంటారట. దీనికయ్యే ఖర్చు, అక్కడి పోలీసుల జీతభత్యాలు వగైరా అన్నింటినీ గ్రామంలోని రెండు వర్గాలవారూ కలిసి భరించాలట

7 మందిని బలిగొన్న బస్సు ప్రమాదం

విశాఖం జిల్లా ఉండవల్లి దగ్గర జరిగిన ఒక టూరిస్టు బస్సు ప్రమాదంలో నెల్లూరుకు చెందిన ఏడుగురు యువకులు దుర్మరణం పాలయ్యారు.

బారకాసు, కోటమిట్ట, రైలుపేట, హరనాథపురం ప్రాంతాలకు చెందిన ఒక 50మంది ముస్లిం యువకులు గత నెల 22 తేదిన బొంబాయి వగైరా నగరాలకు 'టూర్' పోయారట. 7 తేది తిరిగి వస్తుండగా, ఉండవల్లి దగ్గర రోడ్డుమీద ఆగివున్న లారీని గుద్దుకొని బస్సు బోల్తాపడింది. ముందు సీట్లలో వున్న ఏడుగురు యువకులు అక్కడికక్కడే చనిపోయారు; ఇంకొక నలుగురికి కాళ్ళు విరిగిపోయాయి.

చనిపోయినవారి పేర్లు: ఎస్. కె. సిరాజ్ (19), షేక్ హనీఫ్ (22), అన్వర్ బాషా (18), ఖాదర్ వలి (20), షేక్ జాకీర్ (15) మహబూబ్ సాహెబ్ (40) అబ్దుల్ నబ్.

—మిగత 7వ పేజీలో

శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానము

జన్నవాడ - నెల్లూరుజిల్లా

బ్రహ్మోత్సవ ఆహ్వానము

5-5-80 నుండి 15-5-80 తేదివరకు జరుగును.

12-5-80 తేది	సంతసేవ	"కురుక్షేత్రము" నాటకం
13-5-80 తేది ఉదయం	రథోత్సవం	కుమారి చంద్రకళ బ్రూపుచే భరతనాట్యము.
14-5-80 తేది ఉదయం	కళ్యాణము సా: తెప్పోత్సవం	శ్రీ వెంపటి చినసత్యం మంజూభార్గవి బ్రూపుచే శ్రీనివాస కళ్యాణము భరతనాట్యం

అతివైభవముగా జరుగును. కాన భక్తులెల్లరు విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించి తరించ ప్రార్థన.

భక్తజన విధేయులు,

శ్రీ సామంతు సుబ్బారెడ్డి, ట్రస్టుబోర్డుఛేర్మన్

ఆర్. ముత్యాలరావు, కార్యనిర్వాహణాధికారి

శ్రీయుతులు కండికట్టు వెంకటరత్నం, కె. వి రమణారెడ్డి, సింహరెడ్డి నారాయణరెడ్డి, శ్రీమతి గుండ్రా రాజమ్మ, టి. యానాదయ్య. మావాల జానకిరాం, డా. వి. సీతారామరావు, వేగా దయాకరరెడ్డి —ట్రస్టీలు,

ఫోన్: 64

వనితసమునకు పేరెన్నికన్న

TVS టివిఎస్

వారిచే తయారు చేయబడు

టివిఎస్ 50
మొపెడ్

అమ్ముటకు నెల్లూరులో మేము డీలర్లమని తెలుపుటకు సంతసిస్తున్నాము.

9-5-80 నుండి బుక్ చేసుకొనుచున్నాము.

దయచేసి వెంటనే

టివిఎస్ 50 మోపెడ్ ను

మా వద్ద బుక్ చేసుకొనండి,

నెల్లూరు ఆటోమొబైల్స్

138, రంగనాయకులపేట,

నెల్లూరు - 524001.

TVS 50 MOPED



the moped for a generation on the move

మరణాలు



చీళ్ల గురునాథం

వెంకటగిరివాసి, స్వాతంత్ర్య సమర యోధుడు, జమీందారీ వ్యతిరేకోద్యమంలో సముచితపాత్ర వహించిన శ్రీ చీళ్ల గురునాథం (73) 4 తేది దివంగతులైనారు.

గురునాథంగారు ప్రతి ఉద్యమం లో పాల్గొన్నారు; దీర్ఘంగా శిక్ష అనుభవించారు. నిష్కల్మషమైన ఉత్తమ దేశభక్తులాయన. జమీందారీ వ్యతిరేకోద్యమంలో కూడా ప్రముఖపాత్ర వహించారు; జిల్లా జమీందారీ రైతు సంఘకార్యదర్శిగా వ్యవహరించారు. వెంకటగిరి రాజాగారు ఎవరితోనైనా రాజీ పడతానుకాని గురునాథంతో పడను అన్నారట. ఆశయాలు ఆదర్శాలకు అంతగా అంకితమైన వ్యక్తి శ్రీ గురునాథం.

గురునాథంగారికి నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు వున్నారు.

ఆస్వాతంత్ర్యయోధునికిమా జోహారులు. వారి కుటుంబానికి మా సానుభూతి.

●

పెనుబోలు సుబ్బయ్య

నెల్లూరు వైశ్యప్రముఖుడు, మునిసిపల్ మాజీ వైస్‌ఛైర్మెన్‌గా, వ్యష్టి సత్యాగ్రహంలో జైలుశిక్ష అనుభవించిన దేశభక్తుడు, జీవితాంతం ఖద్దరుధారి శ్రీ పెనుబోలు సుబ్బయ్యశెట్టి (77) గత 23 తేది కాలధర్మం చెందారు. ఆయనకు ఒక్క కుమారుడున్నారు. సుబ్బయ్యశెట్టి సదా ఆపుండేవారు; ఏ. సి. సుబ్బారెడ్డి గారి తొలి అనుచరుల్లో ముఖ్యుడు.

6 తేది శ్రీ వాసవి వైశ్యసత్రంలో శ్రీ యడ్లపల్లి గోవిందుశెట్టి అధ్యక్షతననజరిగిన సంతాపసభలో శ్రీయుతులు ఆనం వెంకటరెడ్డి, యడ్లపల్లి వెంకటేశ్వర్లు, ఏ. సి. సుబ్బరాయుడు, ఎ. వి. సుబ్బరామయ్య,



బొమ్మిన సుబ్రహ్మణ్యం, ఆకుల సుబ్రహ్మణ్యం ప్రభృతులు సుబ్బయ్యశెట్టి గుణగణాలను, సేవానిరతిని శ్లాఘించి నివాళులర్పించారు.

అపరాధపు వడ్డీ
(మొదటిపేజి కొరవ)

నెమ్మదిగా వసూలు చేయగలుగుతున్నారు. కొన్నిచోట్ల కొందరేమో మితిమీరుతున్నారు, జబర్దస్తీ చేస్తున్నారు, జులుం ప్రదర్శిస్తున్నారు. అటువంటి చోట్లనే అలజడి వస్తున్నది. ఒత్తిడి తేవలసిందేకాని, పాశ్యమైనంతవరకు అధికార్లు జులుం ప్రయోగించకుండడం వాంఛనీయం.

అపరాధపువడ్డీ మినహాయింపుకు నెలదినాల మి ముఖ్యమంత్రి వద్దకు రాయబారం పోయినవారు: జి. కాం. అధ్యక్షులు వేమారెడ్డి రామచంద్రారెడ్డి; శాసనసభ్యులు సుబ్బరాం వెంకటరత్నంనాయుడు, వి. వి. శేషారెడ్డి, జి. సుందరరామయ్య, పట్రా ప్రకాశరావు. రెవిన్యూ మంత్రి శ్రీ జనార్దన రెడ్డి కూడా సమక్షంలో వున్నారు. ★

జనవాణి
(3వ పేజి కొరవ)

గనుక ప్రభుత్వ వ్యయంతోనే ఈపాటుం జరూరుగా జరగవలసివుంది.

వర్షాలింకా ఆలస్యమైతే పరిస్థితి మరింత దుర్భరం కావచ్చు గనుక 'అలసో దమ్మృతం....' సామెత చందంగా, అధికారులు కళ్లుతెరుచుకోవాలి. వెంగళరావు నగర్‌లోని పబ్లిక్ పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని ఏ అధికార్లూ దురాక్రమించకుండా జాగ్రత్త వహించాలి కూడా హెచ్చరిక.

కావలి — కె. వి. రమణారెడ్డి ★

(6 పేజి కొరవ)

రైల్వే అవార్డు

కావలి రైల్వే ఉద్యోగి శ్రీ అ. బ. సత్తిరాజు ఉత్కృష్ట గౌరవం అందుకున్నారు. నిరుటి తుఫాన్‌వల్ల కావలి-ఒంగోలు మధ్య రైలు మార్గం పూర్తిగా దెబ్బతిని, రాకపోకలకు ఆటంకం కల్గినప్పుడు సత్తిరాజుగారు నిర్వహించిన పని, విశ్వాసంతో చూపిన శ్రద్ధాసక్తులను గుర్తిస్తూ, ఆయనకు రైల్వేవారి విశిష్ట సేవాపతకం బహూకరించింది. సత్తిరాజుగారు కావలి-దామవరం మధ్య తెగిపోయిన రైల్వేలైనును రైల్వే వారి ఆస్తులతో, కొద్ది వ్యక్తులతో మరమ్మతు చేయించారు. ఇది అనుకున్నదానికంటే, తక్కువ వ్యవధిలో పూర్తి చేశారు; అందువల్ల రైళ్ల రాకపోకలను నిర్ణీత సమయంకంటే ముందుగానే పునరుద్ధరించగలిగారు.

ఈ కృషికి చిహ్నంగా సత్తిరాజుగారికి మొన్న ఏప్రిల్ 16 తేదీన ఢిల్లీలో రైల్వే సప్తాహ కార్యక్రమంలో రైల్వే మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి రజతపతకం బహూకరించారు. ఈ సంవత్సరం దేశం మొత్తంమీద ఈ విశిష్ట సేవాపతకాలు పొందిన జాబితాలో ఐదుమంది రైల్వే ఉద్యోగుల్లో సత్తిరాజుగారొక్కరే ఆంధ్రులు.

ముహూర్తంలేని పెళ్లి

వాజాభజంత్రీలులేవు. మంత్రాల చింతకాడలేవు. అసలు ముహూర్తమే లేదు. అయినా వింతగా మనోహరంగా జరిగిందా పెళ్లి.

వధువు సీవుల్స్ పాలిక్లినిక్ గుండెకాయ, మా ఫిజీషియన్ సహాయకుడు డాక్టర్ చెట్టి శేషారెడ్డి కుమార్తె డాక్టర్ మృదుల; వరుడు కందుకూరు 'ప్రజాదక్షిణ' శ్రీ వి. వై. కోటారెడ్డి కుమారుడు డాక్టర్ శివకుమార్ రెడ్డి. వీరి వివాహం 27తేది సాయంకాలం టౌన్‌హాల్లో అదునాతన అభ్యుదయ పద్ధతిలో జరిగింది. అరంకాని సంస్కృత మంత్రాలకు, అర్థంలేని ముహూర్తాది తంతులకు స్వస్తిచెప్పారు. 'అభ్యుదయవేదిక' అధ్యక్షులు శ్రీ ఎం. పట్టాభిరామరెడ్డి 'సౌహిత్యం'లో వధూవరులు పెళ్ళినాటి ప్రమాణాలు చదివి, పూలదండలు మార్చుకున్నారు, ప్రమాణపత్రాలమీద వధూవరుల తల్లిదండ్రులతోపాటు, పెళ్ళి పెద్దలుగా శ్రీ కె. వి. రఘునాథరెడ్డి, శ్రీ కె. సి. రెడ్డి చేవ్రాళ్ళు చేశారు. ఒకరిద్దరు శుభినందన ప్రసంగాలు చేశారు. అంతే, పెళ్ళి అయిపోయింది. హాయిగావుందీపద్ధతి. ★

Best Coaching For
M.B.B.S., Entrance
(Success guaranteed)

Wanted M. Sc.,s to
teach Sciences

LOYOLA TUTORIALS
Kapu St., — Nellore-1

ప్రకటన

చిత్తూరు జిల్లా కల్లూరు గ్రామవాస్తవ్యులైన మా కక్షిదారురాలున్నూ అయిన షేకు మునిరా ఖాతూన్‌బీబీ సాహెబా మాకు ఇచ్చిన సెలవు ప్రకారం ఇందుమూలముగా తెలియజేయునదేమనగా.

నెల్లూరు జిల్లా నెల్లూరు టవునులో వార్డు 12 డ నెం 401 డ/1 లో మా కక్షిదారురాలికి హక్కుగల సగభాగము ఆస్తి 5-9-60 మా కక్షిదారురాలి తల్లి మలేకాబీబీసాహెబాగారు వ్రాయించి ఇచ్చిన సెటిల్మెంటు పత్రం ద్వారా మా కక్షిదారురాలికి హక్కు కలిగివున్నది. సదరు ఆస్తిని అబ్దుల్ ఎస్. కె. రహమాన్ అనేవారలకు అమ్మ ప్రయత్నము చేయుచున్నారు. ఆతను సదరు ఆస్తిని ... చేసిన సదరు పరాధీనములు చెల్లవన్నీ మా కక్షిదారురాలి సగ భాగము ... వెరైనది.

డి. విశ్వనాధం,
అడ్వకేటు నెల్లూరు.



'జ్యోతి' మాసపత్రిక వారు నిర్వహించిన కళాశాల విద్యార్థుల కథల పోటీలలో రెండవ బహుమతి పొందిన కథ "ఈ బ్రతుకింతే" రచయిత్రి కుమారి శ్రీరాము శశికళ జూనియర్ యింటర్ మీడియేట్ వి. ఆర్. కాలేజి - నెల్లూరు.

మీరు టైలర్లా?
(లేడీస్ అండ్ జెంట్స్)

వచ్చి ఎక్స్‌పర్టు షర్టులు కట్టండి.
మీవద్ద ఎంబ్రాయిడరీ మెషిన్లు వున్నవా?
ఎక్స్‌పర్టు పాకాలకు ఎంబ్రాయిడరీ పని తీసుకోండి. (Urgent Continue Work)
మీకు టైలరింగ్ ఇష్టమా?
మా స్కూల్లో చేరి నేర్చుకోండి.

సునందిని గార్మెంట్స్
5/608, ఉస్మాన్‌సాహెబ్ పేట
నెల్లూరు

కావలిలో ఇల్లు విక్రయం

కావలి కో-ఆపరేటివ్ కాలనీలోని (రైల్వే లైనుకు తూర్పు) 55 అంకణముల స్థలము అందులోకట్టబడిన 9 అంకణముల మిద్దె అమ్మబడును.

—వివరములకు—
యం. ఆర్. దొరస్వామయ్యర్
మజీన్‌పేట - కావలి

కావలెను

1) సెకండరీగ్రేడు, బి. ఇడి., ప్యాసు అయిన స్త్రీ టీచర్లు.
2) మాంటిసోరి ట్రైనింగ్ పొందిన టీచర్లు
3) హైస్కూల్ హయ్యరు ప్యాసు అయిన స్త్రీ, పురుషులు.
4) ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేయుటకు స్త్రీలు కావలెను.

14-5-'80 తేది లోగా అప్లికేషన్లు పంప కోరిక.

శ్రీ సర్వోదయ కాన్వెంటు
బారకాసు - నెల్లూరు

తల్లిదండ్రులకు శుభవార్త

L. K. G. మొదలు 7 వ తరగతి వరకు చదువుకొను బాలబాలికలను మా కాన్వెంటులో చేర్చుకొనెదము.

అనుభవము గల ఉపాధ్యాయులచేత శిక్షణతో కూడిన ఉన్నతమైన విద్య బోధింపబడును.

అడ్మిషన్లు ప్రారంభం : 10-5-80
స్కూలు ప్రారంభం : 5-6-80

శ్రీ సర్వోదయ కాన్వెంటు
బారకాసు - నెల్లూరు

ఫోన్ : 2212

M.B., B.S.
B.Tech

అనుభవజ్ఞులైన కాలేజి లెక్చరర్లచే శిక్షణ.
ఎంట్రన్స్ కోచింగ్ 24-5-80 ప్రారంభం.

ప్రత్యేకతలు

1. షెడ్యూలు కులములు షెడ్యూలు తెగలవారికి "ఫీజు" కన్సెషన్.
2. ప్రతి విద్యార్థి విషయంలో Personal Attention.
3. తక్కువ మందిని చేర్చుకొనడం.
4. ఎక్కువ % సెలెక్షన్.
5. ఆఖరు రోజు వరకు [పరీక్ష ముందు రోజు వరకు] కోచింగ్.

ఆలస్యంచేసి జీవితంలో వెనకబడకండి

శ్రీ వెంకటేశ్వర ఎంట్రన్స్ కోచింగ్ సెంటర్

విజయా ఫిల్లింగ్ స్టేషన్ : వి. ఆర్. ఎం. హైస్కూల్ ప్రక్కన
సుబేదారుపేట - నెల్లూరు.

ఉన్నమాట—

(2 వ పేజి తరువాయి)

తుఫాను సమయంలో కొత్త అప్పుల విషయం వచ్చినప్పుడు మేము చెప్పాము. అప్పు ఇవ్వడం సహాయం కానేకాదని. అప్పు పుట్టడానికి ఎన్ని అవకాశాలున్నాయో ఎన్ని మార్గాలున్నాయో అప్పటికే రైతు అన్నిటినీ ఉపయోగించుకున్నారు, ఋణ గ్రస్తతతో మునిగిపోయివున్నారు. అటు వంటి రైతు కొత్తఅప్పు ఇస్తామంటే అవసరమున్నా లేకున్నా తీసుకుంటాడు. కాని చెల్లించేటప్పుడేదారి. తుఫాను పేరుతో దొక్కిన వ్యక్తికి ప్రభుత్వం నుండి అప్పు తీసుకొని ఎక్కువ వస్తువులకి మార్చుకోగలుగుతున్న తుఫాను నష్టం ఎరుగని పెద్దమనుషులకు చెల్లించడం భారంకాదుకాని, నష్టపోయి గత్యంతరం లేక తీసుకొన్నవారికిమాత్రం భారమే, కారే. తుఫానులో నిజంగా నష్టపడినవారికి అటువంటివారు ఎంతోమంది వుండరు, కిస్తుల రద్దుచేసి, నష్టం పూర్చుకోడానికి ఉచితంగా సహాయంచేసివుంటే, అది నిజ మైన సహాయంగా వుండేది. ప్రభుత్వం ఆ పనిచేయలేక పోయింది.

గతసంవత్సరం కిస్తుల బుణాల వసూ ళ్ళకునంతో షపడినవారికిఇప్పుడు తెలిసివస్తున్నది. ఒక్కసారి రెండుసంవత్సరాల మొత్తం చెల్లించడం రైతుకు చిన్నవిష యంకాదు; అందువల్లే అతను సతమతమై పోతున్నాడు. ప్రభుత్వానికి బకాయీల వసూలు చేయకవిధిలేదు; నిర్బంధించనిదే వసూలుకావు. వాయిదా అప్పురుసంతోష పడి, వసూలు సమయంలో అయిష్ట పడడం అసమంజసమే అవుతుంది. ఎంతకాస్తే కరువని, చినుకుపడితే వెల్లువని తరచుగా బకాయివసూళ్ళ వాయిదాను కోరేవారికి, ఆందోళన చేసేవారికి నష్టమేమీలేదు; అది ఇది కలిపి ఒక్క సారి చెల్లించేవారికే భారము, బరువును. ఈ వాస్తవాన్ని గ్రహించడం అవసరం.

బకాయి వసూళ్ళను ఆపేయించలేము; బలవంతంచేసినా అప్పు అనలేము. రెండు సంవత్సరాల మొత్తం ఒక్కసారి ఒక్క క్షణంలో కక్కమని నిర్బంధం చేయడం మాత్రం న్యాయంగా వుండదు.

○ ○ ○

ప్రభుత్వ భూముల అనుమతిలేకుండా ఆక్రమించుకున్నవారికి, ఇండ్ల స్థలాల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వబడదని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటించారు. స్థలాలున్నవారుకూడా వేరొకచోట అడుగుతున్నారని, అదొక లాభసాటి వ్యాపారమైపోయిందనికూడా ఆయన అన్నారు. ప్రభుత్వభూముల ఆక్రమణల తొలగింపులో కోర్టులకుపోయే అవకాశం లేకుండా చట్టాన్ని సవరించే సంకల్పం కూడా ప్రభుత్వానికున్నట్లుంది.

సరూర్‌నగర్ వ్యవహారం తర్వాతకాని ప్రభుత్వానికి ఈ సమస్యలోని లోతుపాతుల అవగాహనకు వచ్చినట్లులేదు. ఆలస్యంగానైనా సరైన నిర్ణయానికి వచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందించాలి.

ఈ ఆక్రమణ అనేది పెద్దఉద్యమమైపోయింది; తేనెతుట్టెగా తయారైంది. అది ఎక్కడైనాకాని, ఎవరైనాకాని ప్రభుత్వభూమిని నిర్భయంగా ఆక్రమించుకోవడం అలవాటైపోయింది ముఖ్యమంత్రి చెప్పినట్లు యిది స్థలాలు భూము లున్నవారికేకాదు, రాజకీయవాదులకుకూడా పెద్ద లాభసాటి వ్యాపారమైపోయింది. చీప్ పాపులారిటీకోసం, ఓట్లకోసం ప్రభుత్వ పార్టీవాళ్ళుకూడా ఆక్రమణలను ప్రోత్సహిస్తారు, ఆక్రమణదారులపట్ల సానుభూతి చూపుతారు; తొలగింపులో ప్రతిపక్షం వారు అడ్డుపడతారు, ఆందోళనచేస్తారు. కోర్టుపక్షికారులు, కావ్యగట్లు, సందు చూడరు, వీళ్ళకు స్థలాలు మంజూరు చేసినా, ఆక్రమణలుఆగిపోదు. ఆక్రమణల సమస్య ప్రభుత్వాని కొక్కదానికే పట్టిందికాదు; అందరికీ సంబంధించినది. ఆక్రమణలను అందరూ నిరుత్సాహపరచ గలిగితే, తొలగింపులో అందరూ సహకరించగలిగితే దాని పరిష్కారం సులభ సాధ్యమవుతుంది.

ఇండ్లస్థలాల పంపకంలో ప్రభుత్వ ప్రస్తుత విధానమే కొనసాగితే. ఇంకో శతాబ్ది కాలానికికూడా ఈ సమస్యకి పరిష్కారంకాదు. ముఖ్యంగా నగరంలో పట్టణాలలో ఈ పద్ధతిలో దీనిపరిష్కారం అసాధ్యం. టవున్లలోని ఇండ్లస్థలాలులేని పేదవారిని రెండువర్గాలుగా విభజించవచ్చు. స్థిరనివాసులై స్థలాలు, ఇండ్లులేనివారు, పొట్టచేతపట్టుకొనివచ్చి తాత్కాలిక నివాసులైనవారు. నెల్లూరువంటి పట్టణాలలో అయితే రెండవవారే ఎక్కువేమోనని పిస్తుంది. వీళ్లు ఒక్కవూళ్లోవుండరు; ఒక్కచోట వుండరు. ఇటువంటివారికి స్థలవసతి, గృహవసతి కల్పించినా ఉప యోగించుకోరు. వాటిని తెగనమ్ముకొని, మళ్ళీ ఆక్రమణలకే వస్తారు. వీరికి తమ తమ వృత్తులకు ప్రభుత్వంచూపే స్థలాలు దూరమవుతాయి; అందువల్ల అక్కడుండ లేరు. పైగా ఒక పట్టణంలో స్థిరంగాకూడా వుండలేరు.!! ఇటువంటివారికి స్థలాలిచ్చి, ఇండ్లు కట్టించి ప్రయోజనమేమిటి? వీళ్ళు ఎల్లప్పుడూ స్థలాలు లేనివారేగదా?

పల్లెల్లోనూపరిస్థితి ఈవిధంగానే వుంది. ఇండ్లస్థలాలు, భూములు ఒకటికి నాలుగు పార్లు, ఒకటికి నాలుగుచోట్ల తీసుకొంటు న్నారు; అమ్ముకొని మళ్ళీ ఎదురుచూస్తు న్నారు. ఇచ్చీ ప్రయోజనం లేకుండా పోతున్నది. వీళ్ళు ఎప్పుడు పొలము, స్థలము లేని పేదవారుగానే వుంటారు.

ఈవిధంగా జరిగితే ఏనాటికైనా ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించ గలుగుతుందా? రాష్ట్రంలో నూరేళ్ళతర్వాతైనా స్థలము, పొలములేని పేదవాడు లేకుండా పోతాడా? ప్రభుత్వం దీన్నిగూర్చి తీవ్రంగా ఆలోచించాలి. స్థలంగాని, పొలం గాని ఒకసారి పొందినవాడు; రెండవసారి తీసుకొనే అవకాశం లేని ఏర్పాటేదైనా చేయాలి. ఓచేసినవాడికి చెరగిపోని చుక్క పెట్టినట్లు, వీరికీ వచ్చు ఏదైనా పోయాలి. లేకుంటే కదరదు. అదీకాక ఈ స్థలాల సమస్యను ఇంకానాననేయకుండా సత్వరం పరిష్కారమయ్యేమార్గం చూడాలి. ★

సర్ఫేస్ గ్రైండింగ్



మోటార్ ఇంజన్ల విడిభాగములలో రెండు భాగాలు గాలిదూరకుండా కరుచుకొనివుండాలంటే మామూలుగాచేసే 'మెషనింగ్' చాలదు. దీనికి ఎక్కువ నాణ్యమైన(Precission) యంత్రం(సర్ఫేస్ గ్రైండర్) కావాలి. మీ వాహనముల ఇంజన్లు గ్రైండింగ్ చేసేందుకు మావద్ద హైగ్రేడ్ సర్ఫేస్ గ్రైండర్ పొందుపరిచాం. నిపుణులైన పనివారిచే ఇంజన్ హెడ్లు మొదలగునవి గ్రైండింగ్ చేస్తారు. మీరు నిర్భయంగా ఉండండి.

మీ రాకనాకాంక్షించు

ఎం. జి. బ్రదర్స్

ఫోన్సు : 306 167

దర్గామిట్ట — నెల్లూరు.

డీలర్సు : మాసీఫెర్గూసన్ ట్రాక్టర్లు, టాటా డీసెల్ వెహికల్సు, ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్సు, అంకో బ్యాటరీలు.

ఈవారం విశేషాలు

(2వ పేజి తరువాయి)

సుప్రీంకోర్టు నిషేధించింది. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో, న్యాయమూర్తి అనుమతితో తప్ప ఏ తేదీకి సంకెళ్ళు వేయరాదని సుప్రీంకోర్టు న్యాయమూర్తుల బెంచ్ స్పష్టంగా ఆదేశించింది. ★

కంబరామాయణం

(4 వపేజి తరువాయి)

విశాలంతో ప్రచురింపబడిన ఈగ్రంథాన్ని ఆయన స్మృతికే అంకితమిచ్చి, ఆయన కుమారు శ్రీ సనత్‌కుమారరెడ్డికి అందజేశారు కోదండరామరెడ్డిగారు. సనత్ కుమారరెడ్డివెయ్యిన్నూటపదార్లతో కోదండ రామరెడ్డిగార్ని సత్కరించారు; ఆసత్కారం శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డి అంద జేశారు. తొడుగెళ్ళకొడుకుగా 'ఉపగుప్త' కావ్యకర్త శ్రీ జక్కా వెంకటేశ్వరరెడ్డి కూడా శ్రీ సనత్‌కుమారరెడ్డి నూతనసాహిత్యంతో సన్మానించారు. కోటారెడ్డిగారి గుణగణాలనుగూర్చి శ్రీ సి. వి. కృష్ణయ్య; ఆయన సంస్కృతి సమ్మేళనానికి చేసిన ఉపకారంగూర్చి డాక్టర్ వై. జె. ప్రభాకరరెడ్డి ప్రసంగించారు.

తొలుత శ్రీ బి. రంగాచార్యులు సభను స్వాగతించారు; చివర్న శ్రీ జె. పి. వెంకటేశ్వర్లు వందనాలు చెల్లించారు.

కోదండరామరెడ్డిగారికి తమిళం రాక పోయినా, తమిళ వాఙ్మయంలోని రెండు ఉద్గ్రంథాలను-ఒకటి 'శిలప్పదికారమ్'ను మంజీరగాథగా, రెండు ఇప్పుడు కంబరామాయణం-తెలుగులోకి తెచ్చిన ఘనత ఆయనకు దక్కింది. ★

నేపాల్ ప్రజలు

(2వ పేజి తరువాయి)

రంలో ఎదురయ్యే చిక్కులమూలాన, పార్టీరహిత ప్రజాస్వామ్యమే శ్రేయస్కరమనే భావన కలగడం అసహజంకాదు. కాని ఈలోగా పార్టీరహితపద్ధతి- పంచాయతీల కెన్నికల ప్రాధాన్యం అనే రెండు పట్టాల మీద రాజ్యమనే బండి నడపక తప్పదు. ★

పంచాంగం

అగ్నికర్తెర ప్రమాణం

మే 11 తేదీ మొదలు 24 తేదీ వరకు అగ్నికర్తెర ప్రమాణం.

కృత్తిక కార్తె

మే 10 తేది రాత్రి గం. 1-14 ని. మొదలు 24 తేదీ రాత్రి గం. 10-42 ని వరకు కృత్తిక కార్తె. మకర ఆలాపికో ప్రవేశం, పూర్ణజలరాశి

మేఘావృత గ్రీష్మవాయు వర్షపాతము

మే 10 తేదీ మొదలు 27 తేదీ వరకు మేఘావృత గ్రీష్మవాయు వర్షపాతము

మే తిథులు

10 శని	ఏకాదశి	రా. 3-04	గం.ని.
11 ఆది	ద్వాదశి	రా. 12-34	,,
12 సోమ	త్రయోదశి	రా. 9-18	,,
13 మంగళ	చతుర్దశి	రా. 7-47	,,
14 బుధ	అమావాశ్య	సా. 5-41	,,
15 గురు	అధిక జ్యేష్ఠశుద్ధ పాడ్యమి	మ. 3-43	,,
16 శుక్ర	విదియ	మ. 2-20	,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు.



జననం : 15-2-1905 నిర్యాణం : 27-4-80

శ్రీ నాగిశెట్టి సుబ్బరామయ్యగారు

ప్రొప్రయిటర్ : ఇండోయూనియన్ మైకాకంపెనీ, గూడూరు

27-4-80 తేది ఉదయం 10 గంటలకు స్వర్గస్థులైరి

మా ఇంటి ఆశాజ్యోతి. నిరంతరం మా హృదయాంతరాలలో వెలిగే జ్యోతి. మా అభివృద్ధి కారకులు. అనురాగంతో మమ్ముల తన గుండెలలో దాచుకొన్న ప్రేమమయుని

పవిత్రాత్మకు

భక్త్యంజలి ఘటిస్తున్నాము

కర్మక్రతువులు

తే 15-5-80 ది గురువారం గూడూరులో మా స్వగృహమున జరుగును

కుమారులు

నాగిశెట్టి సుబ్రహ్మణ్యం

,, రామరాఘవయ్య

గతవారం అవార్డు - ఈవారం ఆత్మహత్య!

ప్రశ్నగా మిగిలిపోయిన నటి శోభ ఆత్మహత్య!

'మనవూరి పాండవులు' ద్వారా తెలుగు తెరకు పరిచయమైన యువ నటి శోభ 1 వ తేది మధ్యాహ్నం మద్రాసులోని తన స్వగృహంలో అనుమానాస్పదమైన పరిస్థితులలో మరణించింది. ఆరోజు మధ్యాహ్నం 2 గంటలదాకా ఆమె గదితలుపులు తెరవలేదట. నిద్రపోతూందనుకొని ఆమె తండ్రి వెంకటరం వేచివున్నాడట. దాదాపు 2 గంటల ప్రాంతంలో ఆమెభర్త బాలా మహేంద్రవచ్చి తలుపులతట్టాడట. ఎంతకీ తెరవకపోయేసరికి, తలుపులు బగలగొట్టి లోపల ప్రవేశించారట. లోపల మృత దేహం నేలమీద పడివుందట; మెదడుట్టూ రాదువుందట; వెంటనే బాలామహేంద్ర పోలీసుకు రిపోర్టుచేశాడట.

తర్వాత శోభ మృతదేహాన్ని పోస్టు మార్టెంజరిపి, అది ఆత్మహత్యని తేల్చారు. ఈ సంఘటన బరగడానికి ముందురాత్రి మహేంద్రవచ్చి తలుపులతట్టాడట. ఎంతకీ తెరవకపోయేసరికి, తలుపులు బగలగొట్టి లోపల ప్రవేశించారట. లోపల మృత దేహం నేలమీద పడివుందట; మెదడుట్టూ రాదువుందట; వెంటనే బాలామహేంద్ర ఆమె ఏడుస్తుందిందని పసిగనిపించిందట.

శోభమరణానికి కారణమేమిటో తెలియ రావడంలేదు. తొలుత ఆమెది హత్య అయి వుంటుందేమోనన్న అనుమానం కల్గకపోలేదుగానీ, తర్వాత పోస్టుమార్టం రిపోర్టు రావడంతో ఆ సందేహం విసృత్తి అయింది. ఐతే టీవీ తెరంలో అత్యంత సుభాషధూతి పొందవలసిన తరుణంలో ఆమె ఆత్మహత్య కెందుకు తలపడిందన్న ప్రశ్నకు సమాధానం దొరకడంలేదు. అది ఇక ప్రశ్నగానే మిగిలిపోవచ్చు.

శోభ జీవితం చాలా చిత్రంగా ముగిసింది. అతి స్వల్పవ్యవధిలో ఆమె తన నటజీవిత శిఖరాగ్రాన్ని అందుకొనగల్గింది. 'మనవూరి పాండవులు' లో నటించేనాటికి ఆమె ఏమంత పేరు ప్రఖ్యాతిగల్గిన నటి కాదు. ఈ రెండేళ్ళలో ఆమె తమిళ, మలయాళ చిత్రపరిశ్రమలో నిందొక్కొకటి; దాదాపు యాభై చిత్రాలలో నటించింది. అవన్నీ ఒకెత్తు. ఇటీవల విడుదలైన 'తమిళచిత్రం 'వసి' ఒక్కటీ ఒకెత్తు. 'వసి' (అకలి)లో ఆమె ఉత్తమ నటగా జాతీయ అవార్డు పొందింది.

తన హఠాన్మరణానికి సరిగ్గా వారం రోజుల క్రితం- ఏప్రిల్ 24వ తేదీన- ఆమె ఢిల్లీలో రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి నుండి ఉత్తమనటి అవార్డు స్వీకరించింది. ఎప్పుడోగాని దక్షిణభారత చిత్ర పరిశ్రమకు చెందిన వారికి ఈ బహుమతి రాదు. అందులోనూ ఇప్పుడిప్పుడే రాణిస్తున్న శోభవంటి నటి పోరావడం ఇంకా ఆరుదు. ఇంత చిన్న వయస్సులో, తక్కువ అనుభవంతో నటజీవితపు పంచుల్ని అందుకోగల్గిన శోభ, అక్కడినుంచి ఒక్కసారిగా హఠాత్తుగా అగాధంలోకి పడిపోయింది. ఆమె మరణం తమిళ, మలయాళ చిత్రాలకు పూరించలేనిలోటు.

శోభ మరణం గురించి ఊహాగానాలకిక అవకాశంలేదు. అది ఆత్మహత్యేనని పోలీసుల స్పష్టంగా తేల్చి చెప్పినతర్వాత ఇక అనుమానాలాండనక్కర్లేదు. ఐతే ఆమె ఎందుకుఆత్మహత్యకు తలపడింది? ఏ పరిస్థితులు ఆమెను ఈ నిర్ణయానికి

—కొరవ 11వ పేజీలో



ఉగాదినాడు విజయగార్డెన్సులో 'తోలిపొద్దు మారాలి' ప్రారంభోత్సవ సందర్భంలో నిర్మాత వాసిరాజు ప్రకాశం, హీరో చంద్రమోహన్ ముఖ్య అతిథి శోభనాబాబు. నాయిక ప్రభ, కారద.

ప్రచారానికి తగిన పనలేని సాహసోపేతమైన చిత్రం

ది బర్నింగ్ ట్రెయిన్

ప్రమాదభరితమైన చిత్రాల నిర్మాణం ఆంగ్లచిత్ర నిర్మాణసంస్థలకు ఒక అలవాటు. ఈ కోవలో పెద్దపెద్దసంస్థలు ఎన్నోచిత్రాలు నిర్మించాయి. చిత్రం అద్యంతమూ ప్రేక్షకుడి ఒళ్ళు గగుర్పాటు చెందించే సన్నివేశాలతో నిండివుంటాయి ఈ చిత్రాలు.

'పోసిడన్ అడ్వెంచర్' టవరింగ్ ఇన్ ఫెర్నో, ఎయిర్ పోర్ట్ 77 వంటి చిత్రాలన్నీ ఈకోవకు చెందినవే. ప్రమాదభరితమైన చిత్రాలలో మొదటగా తెక్కించదగినవి కూడా ఈ మూడే.

అయితే యింతవరకు ఏ భారతీయ నిర్మాతా ఇటువంటి చిత్రనిర్మాణం తలపెట్టలేదు. ఆ సాహసోపేతమైన చిత్ర నిర్మాణ ప్రయత్నం తొలిసారిగా 'ది బర్నింగ్ ట్రెయిన్' ద్వారా జరిగింది. బి. ఆర్. చోప్రా దీని నిర్మాత.

కాలా వ్యయప్రయాసలతో నిర్మించిన చిత్రం యిది. నటీనటుల ఎన్నికలోనూ, సాంకేతిక విషయాల వినియోగంలోనూ, పెట్టబడి విషయంలోనూ ఎంతో ధారాళత్వం పాటిస్తూ నిర్మించాడు ఈ చిత్రనిర్మాణాన్ని. ప్రవారంకూడా చాలాపెద్దఎత్తునేజరిగింది. అయితే ఈ ప్రచారార్భాటాన్నిబట్టి ప్రేక్షకుడు ఆశించినంత, ఊహించినంత గొప్పగాలేదీ చిత్రం. ఆచర్యకు లోనయేముందు స్పష్టంగా కథ చెప్పుకుందాం.

రైల్వే ఇంజనీరు వినోద్ (వినోద్ అన్నా) రూపొందించిన డిజైన్‌లో ఒక కొత్త సూపర్ ఎక్స్‌ప్రెస్ రైలు నిర్మిస్తారు. అది తొలిసారిగా 500 మంది ప్రయాణికులతో ఢిల్లీనుంచి బొంబాయికి బయలుదేరుతుంది. వినోద్‌తోటి ఇంజనీరు రణధీర్ (రాజీ) వ్యక్తిగతమైన అసూయాద్వేషాలతో ఆ రైలును ధ్వంసం చేయడానికి పూనుకొని, డైనమెట్ద్వారా ఇంజను డ్రైవరును చంపేస్తాడు. దానితో సూపర్ ఎక్స్‌ప్రెస్ కళ్ళంలేని గుర్రమై పరుగెత్తడం మొదలుపెడుతుంది. ఈలోగా ఒక పందవాది ప్రమత్తతవల్ల గ్యాస్‌సిలిండర్ పగిలి రైలులో మంటలెత్తుకుంటాయి.

ఇక్కడనుంచి అసలుకథ మొదలవుతుంది. డ్రైవరు లేకపోవడంవల్ల, రైలు ఆగే ప్రశ్నలేదు. దానిని ఏవిధంగానైనా

ప్రసాద్

ఆపడం, ఆపేంతవరకు అది వల్లాడిలేకుండాచూడడం ఒకసమస్య. పెనుకమంది దావానలంలా క్రమ్ముకొనివస్తున్న మంటలు ఇంకొక విషమసమస్య. ఈ రెండు సమస్యలకు పరిష్కారం దొరకక అధికారులు చేతులెత్తేస్తారు.

ఆ రైలులోనే వినోద్ డాక్టర్మేహితుడు అశోక్ (ధర్మేంద్ర) వుంటాడు. ఆతని మాజీప్రియురాలు (హేమమాలిని) కూడా అదే రైలులో ప్రయాణిస్తుంటుంది. సికిపాకెట్ తిరేంద్ర (సినిమాపేరు గుర్తులేదు) కూడా ఒక ప్రయాణికుడు. అశోక్ తిరేంద్ర కలసి ప్రయాణికులను రక్షించే కార్యక్రమం చేపడతారు. ప్రాణభీతి ప్రమాదం అని తెలిసికూడా, వినోద్

—కొరవ 11వ పేజీలో



వేసవి తాపాన్నుంది విముక్తి పొందండి!

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన

గుల్‌మార్గ్

ఎయిర్ కూలర్లు


—సేల్స్ అండ్ సర్వీసు—

బాబు ఎలక్ట్రానిక్స్

1212 : ఫోన్ : 78

కాపువీధి - నెల్లూరు

విద్యుత్ వినియోగదారుల నమ్మకమైన మన్నికగల పవర్-కెపాసిటర్



INDUR CAPACITORS MFG.CO.
ARMOOR-503224

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు వారిచే ఆమోదింపబడినది.

నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలకు పంపిణీదారులు—

మెసర్స్ జయలక్ష్మి ట్రేడర్స్, 16/1151, గాంధినగర్,
నం. 11, జలగం వెంగళరావు మునిసిపల్ బిల్డింగ్స్, నెల్లూరు-524001.

YUSUFF DRESSES

యూసఫ్ డ్రెస్సెస్

19, జలగం వెంగళరావు బిల్డింగ్స్
ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోన్ : 1886

పలువిధములైన రెడీమేడ్ దుస్తులు. గౌన్లు, మాక్సీలు, మినీస్కాక్స్, స్లాక్‌లాన్, బాబా సూట్స్, మైలేది డ్రాసియర్స్, లంగాలు, బనియన్లు, స్కూల్ యూనిఫారములు సరికొత్తరకములు. అధునాతన డిజైనులలో వివిధ వయస్సులలోవివారికి అందుబాటులో లభించును. కిడ్స్ లుంగీలు, మైలేది డ్రాసియర్స్ మా ప్రత్యేకత.

హోల్‌సేల్ ధరలకుకూడా సూవర్ద లభించును.

ఒకసారి విచ్చేయండి!

జిల్లావార్తలు

[5వ పేజి తరువాయి]

మధ్య ఒక కొత్తరోడ్డు నిర్మించాలన్న ప్రతిపాదన చాలాకాలంనుండి వుంది. దానికి కేంద్రప్రభుత్వం ఈ ఏడాది 20 లక్షలు కేటాయించిందట. అయితే ఈ మొత్తం ఎందుకూ చాలదని శాసనసభ్యుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి కేంద్ర నౌకాయాన శాఖ మంత్రి శ్రీ ఎ.పి. శర్మను ఢిల్లీలో కలుసుకొని ఒక వినతి పత్రం ఇచ్చారట. కోటిరూపాయలైనా మంజూరు చేయాలన్నది ఆయన విజ్ఞప్తి.

ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే శ్రీహరికోట కేంద్రం నుంచి, ఆర్మాగాన్ లైట్‌హౌస్ వరకు రోడ్డు ఏర్పడుతుంది.

సంగం దేవుళ్లను దొంగలించారు!

కోవూరు తాలూకా సంగంగ్రామంలోని సంగమేశ్వర దేవాలయంలో 29తేది పెద్దచోరీ జరిగింది. గుడిలోని యుద్ధ వు దేవుళ్ళు - పార్వతీ పరమేశ్వరులను గుర్తుపట్టకుండా ఎత్తుకుపోయారు. వీళ్ళవెల 70 వేల రూపాయలట. దేవుడు చేసిన మనుషులు దేవుడినే తినే తెలివి పెడుతున్నారు.

ఆత్మకూరు బియ్యం దొరికాయి

పనికి ఆహారపథకం బియ్యం అనధికారంగా రవాణాచేస్తుండగా, ఒకటి రెండులారీలు పట్టుబడడం జరిగింది. వీటిని మొన్న తిరిగి సమితికి స్వాధీనంచేశారు. ఆ ముక్కిపోయిన బియ్యం మాకొద్దు పొమ్మంటున్నారట పనివారు. ఇప్పుడేం చేస్తారో మరి.

నాయుడుపేట పోస్టాఫీసు

నాయుడుపేట సబ్ పోస్టాఫీసును హెడ్‌పోస్టాఫీసుగా అప్‌గ్రేడ్ చేశారు. ఈ కొత్తపోస్టాఫీసును 1 తేది నాయుడుపేట పంచాయతీ సర్పంచ్ శ్రీ పెనల గురప్ప శెట్టి ప్రారంభించారు. సభను గూడూరు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీ టి. రామచంద్రమూర్తి అధ్యక్షించారు. ఎం.పి. శ్రీ షేక్ గౌస్‌మొహిద్దీన్ మాట్లాడారు. శ్రీ డి. సుందరరాజన్ స్వాగతం, శ్రీ వై. రంగారెడ్డి వందనాలుచెప్పారు. ★

భారత ప్రభుత్వము

శిక్షణ తరగతులకు ప్రవేశపు నోటీసు

1) ట్రాక్టర్ ట్రైనింగ్ అండ్ టెస్టింగ్ స్టేషన్ ట్రాక్టర్‌నగర్, బుంది, (ఎం. పి.) 466 445.
2) ట్రాక్టర్ ట్రైనింగ్ సెంటర్స్, హిస్సార్, (హర్యానా) 125 0001

I) మూడునెలల కాలవ్యవధిగల సీరిస్ కోర్సు–

ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, పీటీపంపులు తదితర వ్యవసాయ, యంత్ర పరికరాల నిర్వహణ, సర్వీసింగు.

అర్హత : యాంత్రిక వ్యవసాయ పద్ధతుల నవలంబించే అభ్యుదయ కర్షకులు, ట్రాక్టర్లు తదితర వ్యవసాయ యంత్ర పరికరాల యజమానులు, మాజీ సైనికులు, సేద్యపు యంత్రాల నుపయోగించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల ప్రైవేటు సంస్థల అభ్యర్థులు ఈ కోర్సులో పాల్గొనుటకు అర్హులు. అభ్యర్థులకు కనీస విద్యార్హత 8 వ తరగతి; 18 నుంచి 40 సంవత్సరాల లోపు వయస్సు వుండి హిందీగాని, ఇంగ్లీషుగాని చదవను రాయను వచ్చినవారై వుండాలి,

ప్రారంభపు తేది : సెప్టెంబరు 1, 1980
ఎం. ఒ. స్వీకరణకు ఆఖరుతేది : 25-6-1980
దరఖాస్తు స్వీకరణకు ఆఖరుతేది : 15-7-1980

దరఖాస్తుఫారంలు :—
ప్రవేశముకోరే అభ్యర్థులు దరఖాస్తుఫారంలు, ప్రాస్పెక్టసు కొరకు రు 2-50 లు మనిఆర్డరుచేసి, లేదా స్వంతంగావచ్చి పైసంస్థల డైరక్టరుగారి దగ్గర పొందవచ్చును.

స్టయిఫండ్ :—
ఉద్యోగస్తులకుతప్ప తక్కినవారికి నెలకి 70 రూపాయల స్టయిఫండ్ ఇవ్వబడును.

II బి. సీరిస్, మూడువారాల కోర్సు
ఎ. పవర్‌టిల్లర్ల నిర్వహణ, ఎన్నిక, వాడకం;
బి. సస్యరక్షణ పరికరాల నిర్వహణ, మరమత్తులు.
సి. వరిసాగుయంత్రాల వాడకములపై శిక్షణ ఇవ్వబడుతుంది.

అర్హత : నిరుద్యోగ ఇంజనీరింగు, వ్యవసాయ పట్టభద్రులు, డిప్లొమాహోల్డర్లు, కేంద్ర, రాష్ట్రప్రభుత్వశాఖలు, ప్రైవేటుసంస్థల సూపర్‌వైజరీ సాంకేతిక సిబ్బంది, యాంత్రిక సేద్యంలో అనుభవమున్న అభ్యుదయరైతులు ఈ శిక్షణలో పాల్గొనుటకు అర్హులు.

ప్రారంభతేది : జూలై, 1, 1980
దరఖాస్తుల స్వీకరణకు ఆఖరుతేది : జూన్, 1, 1980

III) ఒకటిన్నరనెల కాలవ్యవధిగల సి. సీరిస్ కోర్సు :
ట్రాక్టర్లు తదితర వ్యవసాయ యంత్ర పరికరాల మరమ్మత్తు, ఓవర్ హాల్, సర్వీసింగు, ఈ పరికరాలకోసం రిపేరు, సర్వీసింగు స్టేషన్ల స్థాపనపై శిక్షణ.

అర్హత : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, ప్రైవేటు సంస్థలకు చెందిన సాంకేతిక సిబ్బంది, ప్రైవేటు టెక్నీషియన్సు, ఐ.టి.ఐ. శిక్షణపొందిన ట్రాక్టరు మెకానిక్కులు, యాంత్రిక వ్యవసాయంతో సంబంధంగల అభ్యుదయ రైతులు శిక్షణలో పాల్గొనుటకు అర్హులు.

ప్రారంభ తేది	దరఖాస్తుల స్వీకరణకు ఆఖరుతేది
1) జులై, 16, 1980	జూన్, 8, 1980
2) సెప్టెంబరు, 1, 1980	జులై, 25, 1980

దరఖాస్తుచేసే పద్ధతి :
అభ్యర్థి పేరు, తండ్రిపేరు, వయస్సు, శాశ్వత చిరునామా, విద్యార్హతలు, అనుభవం తదితర వివరాలతోటి సబ్ డివిజనల్ ఆఫీసరు లేదా తహశీల్దారు చేత క్యారెక్టర్ సర్టిఫికేటు జతపరచి పై సంస్థల డైరెక్టరువారికి పంపుకొనవలయును. ఉద్యోగస్తులు ప్రాపర్ ఛానల్‌ద్వారా దరఖాస్తు చేయవలెను.

స్టయిఫండ్ : ఈ తరగతుల అభ్యర్థులకు స్టయిఫండ్ ఇవ్వబడదు.

నోట్ : 1) ఉత్తర ప్రత్యుత్తరాలు హిందీ లేదా ఇంగ్లీషులోనే జరగాలి.
2) శిక్షణకు ప్రవేశరుసుం లేదు; లాడ్జింగ్ సౌకర్యం ఉచితం.
3) ప్రభుత్వ శాఖలు, ప్రయివేటు సంస్థల అవసరాలనుబట్టి, యాంత్రిక పరికరాలలో స్పెషలైజేషన్ శిక్షణ తక్కువ కాలవ్యవధిగల 'బి' సీరిస్ కోర్సులద్వారా నిర్వహింపబడుతుంది.

—డి. ఎ. వి. పి. 539 (14) 80

రెండు సంస్థలు

(1 వ పేజి తరువాయి)

ఈ సేవాసదన్ కేవలం ఒక శరణాలయం కాదు. దిక్కులేనివారికి దిక్కు కల్గించే సంస్థ. ఇందులోని స్త్రీలకు పిల్లాజెల్లా వుంటే, అట్లాంటి పిల్లకాయల్ని 50 మందిని ఇందులోనే చేర్చుకొని, చదువు సంధ్యలు గరపుతారు.

–ఇవీ ప్రస్తుతానికి రాబోతున్నసంస్థలు. వీటికిగాను పెద్దాస్పత్రి ఆవరణలో రోడ్లు భవనాల అతిథిగృహం వెనకతట్టు ఐదెకరాల ఖాళీస్థలం కోరారు. ఈ స్థలం వైద్య ఆరోగ్యశాఖ అధీనంలో వుంది; వాళ్ళ అనుమతికోసం రాశారట. అది రాగానే భవన నిర్మాణం ప్రారంభం కావచ్చు. ఈ లోగా మద్రాసు బస్టాండు వెనుకవైపు, చెంగన్న హాస్టల్‌గా ఒకప్పుడు ప్రసిద్ధికెక్కిన అనాథ శరణాలయ భవనంలో ఈ సంస్థల్ని ప్రారంభిస్తారు. చెంగన్న హాస్టల్ బాగా శిథిలమైపోయింది. అందులో యిప్పుడు హాస్టలూలేదు, గీస్టలూలేదు. దాన్ని తాత్కాలికంగా ఈ స్త్రీల పాలిటెక్నిక్, సేవాసదన్‌లకు వినియోగించుకొంటామంటున్నారు. ఐతే తర్వాతకూడా ఆ భవనాన్ని సద్వినియోగపరచడం మంచిది.

ఈ రెండు సంస్థలూ రేపు జూలైలో ప్రారంభం కాబోతున్నాయి, పాలిటెక్నిక్ అధ్యాపకుల పదవులు త్వరలో నియమించబోతున్నారట.

రెవిన్యూ మంత్రి శ్రీ జనార్దనరెడ్డి నెల్లూరికిచ్చిన కానుకలీ రెండు సంస్థలు. బి. ఇడి కాలేజి, ఇంజనీరింగ్ కాలేజి, రేపు మెడికల్ కాలేజి అంటూ వస్తే అవీ, అన్నీ వాకాడుకే లీసుకపోతున్నారు జనార్దనరెడ్డి అనే విమర్శ కొంతవుంది. మెడికల్ కాలేజిమాట అటుంచండికానీ, కావలికి పి. జి. సెంటర్ యిచ్చిన తర్వాత, ఇక జిల్లాలో ఇంజనీరింగ్ కాలేజిని భరించగల్గే స్తోమత వున్న కాలేజి వాకాడు కాలేజియేకదా? మరి అందుకు విమర్శించడం ఏం సబబు? ఆ కువిమర్శలకుకూడా ఈ సంస్థలు సమాధానాలనుకోవచ్చు.

పనికిమాలిన డిగ్రీకాగితాలిచ్చే నిరుద్యోగ కార్ఖానాలనుకూడా, సమాజంలో దగాపడిన చెల్లెళ్ళకోసం రెండు మంచి సంస్థలను నెలకొల్పడానికి కారణభూతుడైన శ్రీ జనార్దనరెడ్డికి నెల్లూరు రుణపడి వుంటుంది. ★



విద్యానికేతన్ వార్షికోత్సవ సభలో రెవెన్యూ మంత్రి జనార్దనరెడ్డి, కలెక్టరు ఎస్. వి. ప్రసాద్, కరెస్పాండెంట్ హరినారాయణరెడ్డి.

సభలు - సమావేశాలు

(1వ పేజీ తరువాయి)

ప్రమోషన్ అవకాశాలు విస్తరించాలని వారు కోరారు. మంత్రి, ఇప్పుడు ఏమీ అడగకండి-అని జవాబిచ్చారు.

విద్యానికేతన్ వార్షికోత్సవం

చెర్మిజరీ సదన్పు కాగానే, దర్గామిట్టలోని విద్యానికేతన్ ఇంగ్లీషు మీడియం స్కూలు ద్వితీయ వార్షికోత్సవం. రెండేళ్ల క్రితం బాడుగింట్లో, ఇరవైముగ్గురువిద్యార్థులతో ప్రారంభమైన పాఠశాల ఇది. ఇప్పుడు పక్కా భవనాలతో, రెండు వందలమంది విద్యార్థులతో కళకళ లాడుతున్నది. స్కూలు స్థాపకుడు శ్రీ హరినారాయణరెడ్డి శ్రద్ధ, దక్షతలవల్లనే స్వల్ప కాలంలో స్కూలు ఇంత అభివృద్ధి సాధించగలిగింది.


వార్షికోత్సవ సభకు కలెక్టరు శ్రీ ఎస్. వి. ప్రసాద్ అధ్యక్షించారు. శ్రీ హరినారాయణరెడ్డి నివేదిక చదువుతూ, ఈ సంవత్సరం నుంచి పాఠశాలలో భరతనాట్యం తరగతులు ప్రవేశపెట్టినట్టు చెప్పారు.

జనార్దనరెడ్డి, శిక్షణలేకపోయినా హరినారాయణరెడ్డిగారు ఉత్తమ ఉపాధ్యాయుంగా వుంటున్నారని, ఆవృత్తికి పట్టాకాగితాలు అర్హత కాకూడదని అన్నారు. శ్రీ నాగభైరవ కోటేశ్వరరావుకూడా మాట్లాడారు.

సభ తర్వాత స్కూలు పిల్లలు మనోహరంగా భరతనాట్యం చేశారు. ★

"గ్లోవెల్-80" ఆగమనం

గృహిణులకు సుఖభరితం!



1) అందము, ఆకర్షణ వనితనములలో గ్యాస్ స్టౌనే మరపించుటలో దీనికిదే సాటి.
2) ఒక బర్నరుతో కిరోసిన్ ప్రతి లీటరు 10 నుండి 11 గంటల కాలము అనగా ప్రెషరు, కిరోసిన్ స్టౌలకన్న 70 శాతము ఎక్కువకాలము వంట ఏకధాటిగా చేయవచ్చు.
3) కిరోసిన్ దొరకకుండా? లేదా? ఏదంతు అన్న మీమాంస మీకవసరము. మీరు కోరినప్పుడు మావద్ద ప్రెషరుతో కూడిన సిలిండరు ద్వారా మీకు అందుబాటులో ఉండగలదు.
4) ఒకేఒక చుక్కతో మీరూహించలేనంత వేడిని అనగా 800 C పైన మీరు పొందవచ్చును.
5) గ్యాస్, ప్రెషరు స్టౌలవలెగాక అత్యంత నిరపాయకరమైనది.
6) ఇన్ని విశిష్టతలుగల ఈ స్టౌ ద్వారా మీ వంటకయ్యే ఖర్చు గంటకు 20 పైసలు మాత్రమే.

" మీరొక చుక్క కిరోసిన్ ఈ స్టౌ ద్వారా ఆదాచేయండి! అదే చుక్కతో మరియొక గృహిణికి ఉపకారిగా ఉంటుందన్న" మా మాట మీకు ఆశ్చర్యంగానూ, అద్భుతంగానూ తోస్తోందికదూ!

ఈ విశేషాలు మావద్ద చూచి తెలుసుకోండి!
జీవితాంతం సుఖపడండి!

డీలర్సు—

పరమేశ్వరీ ఏజన్సీస్

16/247, రాయాజీవీధి - నెల్లూరు, ఫోన్ : 1710

తయారు—

భారత్ గ్యాస్ ఎప్లయిన్సెస్ (ప్రై) లి.,

3-6-454, హిమయత్‌నగర్, హైదరాబాద్-500029

గ్రంథ సమీక్ష (4వ పేజీ తరువాయి)

ఖూనీచేయించి హత్యానేరాన్ని ఒకపిచ్చివాడికి అంటగట్టడం జరిగింది. గుండమ్మ ఎవరో కాదు; నేడు ఊరూరా పుట్టగొడుగుల్లా వెలసి మతిపోయిన జనం సేవలందుకుంటున్న పిల్లదేవుళ్ళలో ఒకతె. శ్రీమన్నారాయణ సాక్షాత్తూ అమ్మవేషానంపు అర్య తీరు. ఒకవైపు శాస్త్రజ్ఞానం పరుగులు తీస్తుంటే మనమింకాఅమ్మమ్మలభజనలోనే పడిఉన్నాము. ఈమధ్యకాలంలో గ్రాసుడు, జూదం, వ్యభిచారం, మోసం, కొట్లాటలు, ఖూనీలు ఎంతగాపెరిగాయో దైవభక్తి నెల్లూరులో అంతగా పెరిగిందని రచయిత వ్యాఖ్యానించారు. వారి అంచనా సబబే. శాస్త్రవిజ్ఞానంలో ఎట్లాగూవెనుకబడిపోయాం ఆధ్యాత్మికంలో ఉన్నత శిఖరాలు అధిరోహించామని తప్పుడుకొట్టుకొనేమనం యీ వెర్రిమొర్రివేషాలకు మొగం వాచేద మేమిటి? ఈ ఉక్కమూకి పిండెలకావు మన ఔన్నత్యానికి నిదర్శనమా?

రచయిత కల్పనాశక్తికి, వ్యంగ్య ధోరణికి చక్రపాణి ఆత్మకథ చక్కని ఉదాహరణం. రెండు ప్రకరణాలలో యీ కళాక్రమం వెల్లడించింది. వృపహోళ్ళోగా చక్రపాణి ఆత్మను యమభటులు నరకానికి తీసుకవెళతారు. అచటి న్యాయస్థానంలో యమలోకం దిగ్భ్రమ చెందేలా చక్రపాణి భూలోక వృత్తాన్ని వర్ణించగా నరుల రాకతో నరకలోకం భూలోకంగా మారి భ్రష్ట పడుతుందేమోనని యముడు భయపడిపోయాడట. సుదీర్ఘంగా సాగిన యీ యమచక్రపాణుల సంవాదంలో మానవ ప్రకృతి వికృత ధోరణులను రచయిత చక్కగా ఆవిష్కరించారు. మానవ ప్రవృత్తికి, ప్రవర్తనకు గల వైరుధ్యం ప్రధానంగా రచయితను కల వరపరచింది. మనిషి చెడిపోతున్నాడు అన్న ఆవేదన నవలలో సర్వత్రా గోచరించింది. మనిషిలోని ద్వంద్వనీతి సంఘంలోని దురన్యాయాలకు మూలమని రచయిత విశ్వాసం. ఇందుకు పరిష్కారం మనిషిలో శీలం పెరగాలి అన్నది వారి సూచన. వ్యక్తి న్యాయవంతుడు, నీతిపరుడు కావాలి; అదే మార్పుకు మార్గం అంటాడు. ఇది ప్రబోధమా; పరిష్కారమా? సంఘాన్ని కాదని, వేరుగా నేరుగా వ్యక్తివికాసం సాధ్యమా; సంఘం, వ్యవస్థ నీటి ఆకర్షణలకు, ప్రభావానికి పట్టదై వ్యక్తి సదా పరిభ్రమిస్తుంటాడు. ఇట్లాంటి కీలుబొమ్మ మానవుడు వ్యవస్థకతీతమైన శీలసంపదను సంతరించుకోవడం ఆచరణ సాధ్యమా?

ప్రభుత్వ మారణశక్తి ముందు ఉడుకు నెత్తురు తిరుగుబాటు చితికిపోతాయని రచయిత స్పష్టం చేశారు. వ్యవస్థాపరమైన మార్పులు వంటపించినా వ్యక్తులు వీరేకదా, బుద్ధులు పాతవే కదా అనేవంశయం, రావన నవల అంతరాలాల్లో తలుక్కుమంటున్నది. మరి యీ అవ్యవస్థాపరత్వంగా కొనసాగవలసిందేనా? సంభవము, సంభావ్యము ఐన పరిష్కారపథాన్ని దర్శించని నిస్సహాయ స్థితిలో నవలముగిసింది. ఇదినేడు మేధావి వర్గంలో కనిపిస్తున్న మానసిక డోలాయమానానికి మచ్చుతునకగా గ్రహించవచ్చును.

రచయిత పేదల కథగండను కళ్ళకు కట్టినట్టు వర్ణించారు, మంగళాపురంలోని పేదలకు శరీరాలే ఆస్తి. ఈ శరీరాలను పనిముట్లుగా వాడితేనే వారికితిండి....ఇట్లా సాగుతుంది ఆ కథనం. నవలలో మానవ ప్రవృత్తిని చర్చించినంత సమగ్రంగా పాత్ర చిత్రణలో మనోవిశ్లేషణ జరిగి వుంటే నవల స్థాయి పెరిగి వుండేది. జ్యోతి, చక్రపాణి పాత్రలలోనే యీ పరిణామం జరిగింది (క్రీ పాత్రలు చాల మటుకు శారీరక వాంఛను తీర్చుకొనేందుకు ప్రక్కదారులు తొక్కాయి. సెక్సువర్ణనలు మొరటుగా వున్నాయి. సుందరమ్మ హత్య మినహా చెప్పదగిన సంఘటనలు నవల్లో లేవు. ఈ మేరకు నవలాశిల్పంలో లోపం కన్పిస్తున్నది. నవల ఉత్తరభాగం చాల వరకు 'నెరేటివ్'గా సాగిపోయింది. అంతే కాదు రాజకీయ నవలాగుణాలు పోగొట్టుకొని అపరాధ పరిశోధనగా పరిణామం చెందింది.

నెల్లూరు, దాని పరిసరాలను నవలకు రంగస్థలిగా రచయిత వాడేరు. ఈనాటి నెల్లూరు రోజేషన్స్‌కు నవలాప్రవేశం మానవారణ్యంలోనే తొట్టతొలిగా జరిగిందనుకుంటాను. గాంధీనగర్, బెక్కమిట్టలోని 'మ్యారిచ్' అధునాతన బిల్డింగ్స్, నగరంలోని విలాసం, సోమరితనం, దౌర్జన్యాలు, హత్యలు, లాక్లీలు, బార్స్, రోడ్ సైడు హట్స్-ఒక చేమిటి నగర శోభ నవలలో పొర్లాడింది. దైవ జీవితాన్ని, న్యాయవాదం వీరిని, నెల్లూరు పత్రికం ఆత్మను పట్టి రచయిత నవలలో అచ్చు గుద్దేస్తారు.

మానవ ప్రవృత్తికి, ప్రవర్తనకు మధ్య ఏర్పడిన అగాధంలో మొలకెత్తి, ప్రేళ్ళు తన్నింది మానవారణ్యం. ఇది సుందరోద్యానంకాదు; దారితెన్ను లేని మృత్యుబిలం; మనిషిని మనిషి భయంకరంగా దోపిడిచేసే వ్యవస్థానిలయం; ఈ భూతల నిలయాన్ని బద్దలుచేసి మానవకళ్యాణానికి మార్గం చూపే రచనను శ్రీ జి. సి. కొండయ్య మున్ముందు వ్రాయగలరని ఆశిద్దాం.

—సంఘమిత్ర

★

పెండ్లిండ్లు
(4వ పేజీ తరువాయి)

బాద్‌లో ఉద్యోగంచేస్తున్న సుబ్రహ్మణ్యం రెడ్డికి ఎల్. ఎం. ఇ. గత 18 తేది శిల రంవారివీధి ఆర్యవైశ్య కళ్యాణనిలయంలో వివాహం జరిగింది.

పెనుబర్తి పెండ్లి

నెల్లూరు తాలూకా పెనుబర్తి సర్‌పంచి, హైదరాబాదు పారిశ్రామికుడైన శ్రీ అత్తివరపు రమణారెడ్డి సోదరుడు శ్రీ వెంకురెడ్డి కుమార్తె ప్రమీలకు; పోట్లపూడి శ్రీ అడపాల రమణారెడ్డి కుమారుడు రామమోహనరెడ్డికి గత 27 తేది పాండురంగ అన్నదాన సమాజంలో వివాహం జరిగింది.

జమీన్ రైతు వర్కరు

'జమీన్ రైతు' ప్రెస వర్కరు, బాలాజీనగర్ శ్రీ పమిడిపాటి వెంకట నరసింహారావు కుమారుడు రవికుమార్‌కు; నార్తుమోపూరు శ్రీ చెరుకుమూడి రామారావు కుమార్తె పద్మావతికి గత 27 తేది బాలాజీనగర్‌లో వివాహం జరిగింది.

చౌదరి — పార్వతి

ఇందుకూరుపేటవాసి, డిప్యూటీ రాని ల్దారు శ్రీ ఎం. పెంచలనాయుడు కుమారుడు సుకుమారచౌదరి బి.కాం., (ఎల్‌ఎల్.బి), ఎస్. కె. పార్వతి బి. ఎస్‌సి., వివాహం 18 తేది కస్తూరిదేవి విద్యాలయంలో జరిగింది.

సుహాసిని — చంద్రశేఖరరెడ్డి

అల్లీపురంవాసి, సొమ్ముడు శ్రీ ఉప్పూరు కృపారెడ్డి దౌహిత్రి, శ్రీ జి. వి. కృష్ణారెడ్డి పుత్రిక సుహాసిని; కడప, అడ్వొకేటు శ్రీ తిగిరెడ్డి నారాయణరెడ్డి కుమారుడు చంద్రశేఖరరెడ్డి బి.ఎ., పరిణయం గతనెలలో విజయమహల్‌లో జరిగింది.

రామగోపాల్ - నిర్మల

పెయింట్స్ వ్యాపారి, కావలి గడ్డ పూర్ణయ్య కుమారుడు రామగోపాల్; నిర్మల కళ్యాణం గతనెలలో పాండురంగ అన్నదానసమాజంలో జరిగింది.

గూడూరు - వాయల్‌పాడు

గూడూరు, శ్రీ గూడూరు శంకరరెడ్డి కుమార్తె శ్రీప్రియ; వాయల్‌పాడు శ్రీ సి. కె. బాస్కరరెడ్డి కుమారుడు చంద్రశేఖరరెడ్డి బి. ఎ. వివాహం 24 తేది గూడూరు టి. ఎన్. ఆర్. కమ్యూనిటీ హాలులో జరిగింది.

ఈదూరు పెండ్లి

శ్రీ రావి మోహనచౌదరి తమ్ముడు రవీంద్రబాబుకు, మల్లీశ్వరికి గత 12 తేది గూడూరు టి. ఎన్. ఆర్. కమ్యూనిటీ హాలులో పెండ్లిజరిగింది.

కళ కవితల కల్యాణం

వ్యాపార చిత్ర లేఖనంలో కళామతల్లిని ఆరాధిస్తూ, ఎల్లప్పుడూ రంగులలోరాశ్లలో మునిగితేలే ఆర్టిస్టు, సహృదయ మిత్రుడు శ్రీ మునికుమార్ (మునిఆర్ట్స్) తన కుమార్తె వివాహాన్ని కళకవితల కళ్యాణంగానే రోజంతా వేడుకచేశారు.

అమ్మాయి శ్రీదేవి, మునికుమార్ కుమార్తె, ఒన్నాయి, దర్శి రెవిన్యూశాఖీయుడు శ్రీ గోపిశెట్టి సుందరరామయ్య కుమారుడు వెంకటేశ్వర్లు. వివాహం 2తేది నెల్లూరు టి. వి. ఎస్. కళ్యాణ సదనంలో జరిగింది.

సాయంకాలం శ్రీ ఆర్. ఎల్. రెడ్డి అధ్యక్షతన కవితా గోష్ఠి, కవి సన్మానం. మునికుమార్ ఎనిమిది మంది కవులను ఎం. ఎల్. ఎ, శ్రీ కె. వి. సుబ్బారెడ్డి చేతి మీదుగా సన్మానించారు. తర్వాత ఉమ, గౌరి భరతనాట్యం; జోసెఫ్ బృందం లలిత సంగీతం, మొత్తానికి మునికుమార్ వివాహాన్ని సాదాగా కాకుండా, రసభరితంగానే జరిపించారు.

★

చిత్ర సమీక్ష
(9 వ పేజీ తరువాయి)

ఇంకొక రైలులోవచ్చి అశోక్‌తో కలుస్తారు. అప్పటికే సగంరైలు మంటల బారినపడిపోయివుంటుంది; కొందరు ప్రయాణీకులుకూడా ఆ మంటల్లో మాడిపోతారు.

వినోద్, మిగతా యిద్దరితోకలసి అతి కష్టంమీద ఇంజనువద్దకు చేరేసరికి, వారికి రణధీర్ ఎదురువస్తారు. అప్రమాదాన్ని అతను ఆనందంగా అనుభవిస్తుంటాడు. ఆతన్ని అడ్డు తొలగించుకొని ఇంజనుదగ్గరకు పోయేసరికి బ్రేకులన్నీ ధ్వంసమైపోయివుంటాయి. ఇక విధిలేక ఇంజన్ను బాంబు పెట్టి పేల్చివేస్తారు. పెట్టెలన్నీ సురక్షితంగా విలబడిపోతాయి. పోయిన ప్రయాణీకులుపోగా మిగిలినవారందరూ క్షేమంగా బయటపడిపోతారు. ఆనందోత్సాహాలమధ్య బయలుదేరిన సూపర్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణం ఇట్లా విషాదాంతమై ముగుస్తుంది. ఇదీ ఈ సినిమా కథ.

ఇంతవరకే కథనుపరిమితం చేసివుంటే బాగావుండివుండేది. అయితే సగభాగం అయ్యేంతవరకు అసలు కథ మొదలుకాదు. వినోద్, అశోక్‌ల ప్రేమాయణాలతోనే పొద్దుగడిపేస్తారు. ఈ చిలిపిచేష్టలవల్ల చిత్రంలోని సీరియస్‌నెస్ హరించుకొని పోతుంది.

ఆదొక్కటేకాదు, సమాజంలో మనకు నిత్యం తారసపడే రకరకాల మనస్తత్వాలు గల వ్యక్తులందర్నీ ఒక్కచోట ఇరికించి వేశారు దర్శకుడు. ఎయిర్ పోర్టు 77 లో కూడా ఈ ప్రయత్నం జరిగింది. వర్షిమాదం గొంతుమీదకు వచ్చినప్పుడు, దానివల్ల వీరి స్పందన, ఆవిషమ సమయంలో వీరి భిన్న ప్రవర్తన, చాల సహజంగా హృద్యంగా చిత్రించారు ఆంగ్లచిత్రంలో, బర్నింగ్ ట్రైన్ లో ఆ సహజత్వం లోపించి, ఏదో గందరగోళంగా తయారైంది.

వర్షిమాదం దాగా తారాస్థాయి నందుకొని, ప్రేక్షకుడు ఉత్కంఠతో పరితం కోసం ఎదురు చూస్తున్నప్పుడు, ఉన్నట్లుండి అశోక్, నీమల పాత ప్రేమ కథలను పైకి లాగడం అసందర్భంగా వుండడమే కాదు, ప్రేక్షకుడిలో అసంతృప్తి కల్గించింది.

ఇటువంటి అసహజత్వాలు, అనవసర సంఘటనలు, సన్నివేశాలు చాలా వుంటిగా వున్నాయి ఈ చిత్రంలో. వాటి నన్నిటినీ ఇక్కడ చర్చించుకోవలసిన అవసరం లేదనుకుంటాను.

తగలబడి పోతున్న రైలునుమాత్రం చాల చక్కగా చిత్రీకరించాడు దర్శకుడు రవి చోప్రా. రక్షణ చర్యలలో వినోద్, అశోక్, జితేంద్రల సాహసోపేతమైన చర్యలుకూడా మనస్సు నాకట్టుకొంటాయి.

నటనమాటకొస్తే, వినోద్‌ఖన్నాకే పట్టు మార్కు. హేమమాలిని, పర్వీన్‌బాబీ, నీతూసింగ్ వగైరాలుకూడా వున్నారీ చిత్రంలో.

మొత్తమ్మీద, ప్రేక్షకులు ఆశించిన స్థాయిలో లేకపోయినా, చెప్పుకోదగిన సాహసోపేతమైన చిత్రం బర్నింగ్ ట్రైన్. దర్శకుడు సగటు భారతీయ చిత్రాల పోకడలను, చీని వరకైనా వదలకొనివుంటే చిత్రం ఇంకా ఆకర్షణీయంగా తయారైవుండేది.

★

సినిమా
(9వ పేజీ తరువాయి)

తీసుకవచ్చాయి? కలలుపండే సమయంలో ఎందుకామె తన జీవితాన్ని ఇంత హఠాత్తుగా ముగించేసుకొంది? ఏ మానసికాందోళన ఆమెను ఆత్మహత్యకు పురిగొల్పింది?— ఈ ప్రశ్నలెప్పటికీ ప్రశ్నలుగానే మిగిలిపోతాయి.

★

ప్రకటన

నేను ఎ. పి. యు. 8137 నున్నెరు రిపర్ 10 నెల్లూరు మధ్య తిరుగు బస్సు ఓనరును నా బస్సును కొనుక్కొంటానని ఆత్మకూరు వాస్తవ్యులు గుండాల వెంకట రమణారెడ్డి నావద్ద ఆ బస్సు ట్రాన్స్‌ఫరుకు కావలసిన ట్రాన్స్‌ఫర్ ఫారములు వకాలతు వగైరా కాగితములలో చేవ్రాలు చేయించుకొన్నారు. కాని నాకు డబ్బు కట్టకయే వాటిని వుపయోగించి ట్రాన్స్‌ఫరు చేయించుటగాని యితరులకు అమ్ముటగాని చేసిన యెడల అది చెల్లదు నేను బాధ్యురాలను గాను నా తరపున ఏ వకీలు గాని సదరు వకాలతుపై వ్యవహరించ గూడదని యిందుమూలముగా తెలియజేయడమైనది.

పి. శంకరమ్మ,
అనుమసముద్రము ఆత్మకూరు తాలూకా

ఆర్. ఒ. సి. నెం. 25/80 తే 6-5-80 ది

కోట గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

నెల్లూరు జిల్లా గూడూరు తాలూకా కోట గ్రామ పంచాయతీ ఏరియాలో యీ క్రింది షెడ్యూలు ప్రకారం పనులు చేయుటకు మరియు 1980-81 వ సంవత్సరమునకు అవసరమైన ఎలక్ట్రికల్ సామానులు సప్లయి చేయుటకు తే 20—5—1980 ది సాయంత్రము 4.00 గంటలవరకు సదరు గ్రామ పంచాయతీల కార్యనిర్వాహణ అధికారిచే గనీ లేక వారి అనుమతి పొందిన వారిచే గనీ సీలువేసిన టెండర్లు తీసికొనబడును. అదే రోజు సాయంత్రము 4.30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షములో సీలు టెండర్లు తెరువబడును. ధరావత్తు చెల్లించి టెండరుతో జతపరచవలెను. ఇతర విషయములు కార్యాలయము పనిచేయు సమయములో తెలుసుకొనవలెను.

— షెడ్యూలు —

వ. నెం.	పనియొక్క వివరములు	ఎస్టిమేటు	ధరావత్తు
1.	క్రొత్త హరిజనవాడలో అరుంధతీయవాడ నుండి ఊరమంతి రమణయ్య యింటివరకు సైడు కాలవ నిర్మాణము	8400/-	420.00
2	రాంరాజ్ టాకీసు ఎదురుగావున్న వీధిలో సొల్లేటి పెద కొండయ్య యింటివద్దనుండి పంట కాలువ వరకు సైడు కాలువ నిర్మాణము	8600/-	430.00
3.	క్రొత్త హరిజనవాడలో మర్రి కోటయ్య యింటి వద్ద నుండి వల్లం చెంచయ్య యింటివరకు గ్రావలు రోడ్డువేయుట.	2400/-	120.00
4.	ఎలక్ట్రికల్ ట్రాన్సు ఫారం నుండి కర్లపూడి రమణయ్య యింటివరకు సైడుకాలువ నిర్మాణం	4430/-	221.50
5.	1980-81 వ సంవత్సరమునకు ట్యూబులైట్లకు అవసరమైన 4 అడుగుల 40 W ట్యూబులైట్లు 40 W చోకులు, 40 W స్టార్టర్లు, హోల్డర్లు మరియు ట్యూబులైట్లకు వేయుపైరు దఫాలవారీగా సప్లయి చేయుట	—	500.00

గమనిక:- 1. జి. ఇ. సి. ఫిలిప్స్, మైసూరు క్రాంప్టన్ మరియు హెచ్.ఎం.టి. కంపెనీల ఆథరైజుడు డీలర్లు మాత్రమే ప్రతి ఐటమునకు రేట్లు వివరించవలెను పైరు గేజి నెంబరు తెలుపవలెను.

2. అత్యవసరముగా పనిచేయవలసినందున 1 మరియు 2వ ఐటములకు అసిస్టెంటు ఇంజనీరు పి. ఆర్. గూడూరువారి సాంకేతిక ఆమోదమునకు లోబడి వర్కు ఆర్డర్లు యివ్వబడును.

ఎస్. సుబ్బయ్య,
కార్యనిర్వాహణ అధికారి,
కోట గ్రామ పంచాయతీ.

ఫోన్ : 1055
1407

వంట ఇంటి సామగ్రికి ప్రఖ్యాతిగాంచిన

మహావీర్ ఎంటర్‌ప్రైజెస్‌వారు నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు

పద్మ ఏజెన్సీస్

13/293,
తిప్పరాజువారివీధి
నెల్లూరు-1.

వారిని సబ్ డిస్ట్రిబ్యూటర్‌లుగా నియమించినారు.

11-5-80 ఆదివారం ఉ॥ 9-05 నుండి 9-09లోగా శుభారంభం

శుభాభి నందనలతో

శ్రీ కామాక్షి స్టీల్ హౌస్
చిన్నబజారు – నెల్లూరు.
ఫోన్ : 1919

కాము ఎలక్ట్రానిక్స్ & సాయినాధన్ అండ్ కో.
నెల్లూరు.
ఫోన్స్ : 1212&78

టిప్ టాప్
చిన్నబజారు – నెల్లూరు
ఫోన్ : 1139
ద్రాక్షి : నెం. 20 కె వి. ఆర్. బిల్డింగ్స్
ట్రంకురోడ్డు - నెల్లూరు. ఫోన్: 2032

విజయా సోర్ట్స్
చిన్నబజారు - నెల్లూరు.
ఫోన్ : 190

విజయా ఫ్యాన్సీస్
చిన్నబజారు - నెల్లూరు
ఫోన్ : 2198

శ్రీ వెంకటేశ్వర స్టీల్ సెంటర్
చిన్నబజారు - నెల్లూరు
ఫోన్ : 2328


జగదీష్ స్టోర్స్
చిన్నబజారు - నెల్లూరు
ఫోన్ : 1727

రవి స్టీల్ హౌస్
చిన్నబజారు – నెల్లూరు
ఫోన్ : 1279

శ్రీనివాస టింబర్ డిపో
సంతపేట - నెల్లూరు
ఫోన్ : 291

లీడర్ ఫ్యాన్సీ స్టోర్స్
చిన్నబజారు – నెల్లూరు.
ఫోన్ : 1570

పినాకిని సూపర్ మార్కెట్
నెల్లూరు. ఫోన్ : 1234



శ్రీ వెంకటరమణ స్టీల్ హౌస్

చిన్నబజారు - నెల్లూరు.

ప్రొప్రైటర్ : ఫోన్ : 1055

మహావీర్ ఎంటర్‌ప్రైజెస్

తిలక్‌రోడ్ : : హైదరాబాద్
ఫోన్స్ : 221198, 34819
సోల్ డిస్ట్రిబ్యూటర్స్ ఆంధ్రప్రదేశ్.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (AP)